# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 13-12-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:323 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## మెరిసిన మెటల్ షేర్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజు లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలు, ముఖ్యంగా మెటల్ స్టాక్స్‌లో భారీ కొనుగోళ్ల మద్దతుతో సూచీలు లాభపడ్డాయి. శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 449.53 పాయింట్లు పెరిగి 85,267.66 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 148.40 పాయింట్లు లాభపడి 26,046.95 వద్ద ముగిసింది.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్

- హైదరాబాద్ నగరానికి వచ్చిన అఖిలేశ్ యాదవ్
- జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో భేటీ
- అమలు చేస్తున్న పథకాల గురించి వివరించిన రేవంత్ రెడ్డి
- జాతీయ రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం



**హైదరాబాద్,డిసెంబర్12,(నిజం చెప్పుతాం)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. హైదరాబాద్ నగర పర్యటనలో ఉన్న అఖిలేశ్ యాదవ్, జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారిరువురు జాతీయ రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం.రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి అఖిలేశ్ యాదవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇండిగో సంక్షోభం

- అంతర్గత లోపాల కారణంగా వందలాది విమానాలను రద్దు చేసిన ఇండిగో
- సంస్థ కార్యకలాపాలపై దృష్టి సారించిన డీజీసీఏ
- పోటీ నిబంధనలను ఉల్లంఘించిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్న సీసీఐ

**న్యూఢిల్లీ,డిసెంబర్12,(నిజం చెప్పుతాం)** ఇండిగో సంక్షోభం నేపథ్యంలో కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) రంగంలోకి దిగింది. అంతర్గత లోపాల కారణంగా ఇండిగో వందలాది విమానాలను రద్దు చేయడంతో డీజీసీఏ దర్యాప్తు జరుపుతోంది. సంస్థ కార్యకలాపాలపై డీజీసీఏ దృష్టి సారించింది.



## మహారాష్ట్ర పోలీసులకు మైక్రోసాఫ్ట్ ఏఐ బలం

- సైబర్ నేరాల దర్యాప్తు వేగవంతం చేసేందుకు 'మహాక్రైమ్‌ఓఎస్ ఏఐ' ఆవిష్కరణ
- మైక్రోసాఫ్ట్ చైర్మన్ సత్య నాదెళ్ల చేతుల మీదుగా ఈ ప్లాట్‌ఫామ్ ప్రారంభం
- మహారాష్ట్ర పోలీసులకు ఏఐ సాంకేతికతతో దర్యాప్తులో సహాయం

సైబర్ నేరాల దర్యాప్తును వేగవంతం చేసే లక్ష్యంతో రూపొందించిన 'మహాక్రైమ్‌ఓఎస్ ఏఐ' ప్లాట్‌ఫామ్‌ను మైక్రోసాఫ్ట్ చైర్మన్, సీఈఓ సత్య నాదెళ్ల శుక్రవారం ఆవిష్కరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మైక్రోసాఫ్ట్ అజూర్ టెక్నాలజీతో పనిచేసే ఈ వ్యవస్థ, పోలీసు అధికారులకు దర్యాప్తులో సహాయపడనుంది. మానవ నైపుణ్యాన్ని ఆధునిక సాంకేతికతతో అనుసంధానించి, కేసులను వేగంగా, సమర్థవంతంగా పరిష్కరించడానికి ఇది దోహదపడుతుంది.

# జనాభా లెక్కలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

- 2027 జనాభా లెక్కల నిర్వహణకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- రూ.11,718 కోట్ల బడ్జెట్‌తో రెండు దశల్లో చేపట్టనున్న ప్రక్రియ
- దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో గణన
- జనాభా గణనతో పాటు కులాల వారీగా వివరాల సేకరణకు నిర్ణయం



**న్యూఢిల్లీ,డిసెంబర్12,(నిజం చెప్పుతాం)** దేశవ్యాప్తంగా నిర్వహించే అతిపెద్ద పరిపాలనాపరమైన ప్రక్రియ, జనాభా లెక్కలు-2027కు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో చేపట్టనున్న ఈ బృహత్ కార్యక్రమానికి రూ.11,718.24 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ ఆమోదముద్ర వేశారు. ఈ జనగణనలో జనాభాతో పాటు కులాల వారీగా వివరాలను కూడా సేకరించనుండటం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది.



## తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

- ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలుల వల్ల రాష్ట్రంలో చలి తీవ్రత
- ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పడిపోయినట్లు వెల్లడి
- ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాల్లో చలి గాలుల ప్రభావం అధికం

**హైదరాబాద్,డిసెంబర్12,(నిజం చెప్పుతాం)** తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలుల కారణంగా రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీల మేర కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయాయని పేర్కొంది. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాల్లో చలి గాలుల ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపింది.

# ఇకపై టికెట్ రేట్లు పెంచం

- టాలీవుడ్‌కు మంత్రి కోమటిరెడ్డి హెచ్చరిక
- పేదలపై భారం మోపలేమన్న మంత్రి
- నిర్మాతలు, దర్శకులు మా వద్దకు రావొద్దు: మంత్రి కోమటిరెడ్డి
- సామాన్య కుటుంబం సినిమాకు వెళ్లాలంటే ధరలు అందుబాటులో ఉండాలని వ్యాఖ్య



**హైదరాబాద్,డిసెంబర్12,(నిజం చెప్పుతాం)** తెలంగాణలో ఇకపై ఏ సినిమా టికెట్ ధరలు పెంచే ప్రసక్తే లేదని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన ప్రకటన చేశారు. 'అఖండ-2' సినిమా టికెట్ల పెంపు వివాదం నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. భవిష్యత్తులో టికెట్ రేట్లు పెంచాలని కోరుతూ నిర్మాతలు, దర్శకులు ఎవరూ తన వద్దకు రావొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.



## రైతులకు అండగా నిలుస్తున్న టెక్కీ

- సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ శంకరరావును అభినందించిన మంత్రి నాదెండ్ల మనోహర్
- రైతులకు అందిస్తున్న సేవలను ఫోన్‌లో కొనియాడిన మంత్రి
- సొంత ఖర్చులతో అన్నదాతలకు అండగా నిలుస్తున్న శంకరరావు

పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మరడాన శంకరరావును రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేకంగా అభినందించారు.




## బీహార్‌లో హెచ్ఐవీ కలకలం

- ఒకే జిల్లాలో 7400 మందికి పాజిటివ్
- బీహార్‌లోని సీతామఢీ జిల్లాను వణికిస్తున్న ఎయిడ్స్
- బాధితుల్లో 400 మంది చిన్నారులు ఉన్నట్లు వెల్లడి

**డిసెంబర్12,(నిజం చెప్పుతాం)** ప్రభుత్వాలు ఎంతగా ప్రచారం చేస్తున్నా హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజల్లో సరైన అవగాహన కొరవడుతూనే ఉంది. దీని ఫలితంగా ప్రమాదకరమైన ఈ వైరస్ వ్యాప్తి కొన్ని ప్రాంతాల్లో ఆందోళనకర స్థాయిలో కొనసాగుతోంది. బీహార్‌లోని సీతామఢీ జిల్లాలో హెచ్ఐవీ మహమ్మారి విజృంభిస్తోంది.

# అల్లూరి జిల్లాలో యాత్రికుల బస్సు బోల్తా

**లోయలో పడిన యాత్రికుల బస్సు- 8 మంది యాత్రికులు దుర్మరణం**

- చింతూరు-మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో లోయలో పడ్డ బస్సు
- భద్రాచలం నుంచి అన్నవరం వెళ్తుండగా ఘటన
- కొనసాగుతున్న సహాయక చర్యలు



**అమరావతి,డిసెంబర్12,(నిజం చెప్పుతాం)** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. యాత్రికులతో వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 8 మంది అక్కడికక్కడే మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిత్తూరు జిల్లాకు చెందిన 35 మంది యాత్రికులు, ఇద్దరు డ్రైవర్లతో ఓ ప్రైవేటు బస్సు భద్రాచలంలో దర్శనం ముగించుకుని అన్నవరం బయలుదేరింది. చింతూరు-మారేడుమిల్లి ఘాట్ రోడ్డులోని రాజుగారిమెట్ట వద్దకు రాగానే బస్సు అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 37 మంది ఉన్నట్లు తెలుస్తోంది.సమాచారం అందుకున్న చింతూరు పోలీసులు, స్థానికులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# యూత్ వన్డేల్లో టీమిండియా సరికొత్త చరిత్ర

- యూఏఈపై 433/6 పరుగుల రికార్డు స్కోరు చేసిన భారత యువ జట్టు
- యూత్ వన్డేల్లో భారత్‌కు ఇదే అత్యధిక స్కోరు
- 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ 95 బంతుల్లో 171 పరుగులతో విధ్వంసం
- యూత్ వన్డేల్లో మూడుసార్లు 400పైగా స్కోర్లు చేసిన ఏకైక జట్టుగా భారత్ రికార్డు



**న్యూఢిల్లీ,డిసెంబర్12,(నిజం చెప్పుతాం)** అండర్-19 ఆసియా కప్ 2025 టోర్నమెంట్‌లో భారత యువ జట్టు ప్రత్యర్థి జట్లకు గట్టి హెచ్చరిక పంపింది. యూఏఈతో జరుగుతున్న ఆరంభ మ్యాచ్‌లో టీమిండియా కుర్రాళ్లు విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగి, యూత్ వన్డే ఇంటర్నేషనల్ ) క్రికెట్ చరిత్రలోనే తమ అత్యధిక స్కోరును నమోదు చేశారు. నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 433 పరుగుల భారీ స్కోరు సాధించి సరికొత్త రికార్డు సృష్టించారు.ఈ మ్యాచ్‌లో 14 ఏళ్ల ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 95 బంతుల్లోనే 171 పరుగులు చేసి భారత భారీ స్కోరుకు బలమైన పునాది వేశాడు.

## సిపిఎం కంచుకోటను కొల్లగొట్టిన కరివేద సుధాకర్ నారాయణపురంలో కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం



బోనకల్ డిసెంబర్ 12 నిజం చెపుతాం బోనకల్లు మండలం నారాయణపురంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాసరావు సర్పంచిగా 200 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. దాదాపు 40 సంవత్సరాల తర్వాత నారాయణపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం వెనక కరివేద సుధాకర్ పాత్ర చాలా ఉన్నదని గ్రామస్తులు చెబుతున్నారు. ఇటీవల నారాయణపురం గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలను కరివేద సుధాకర్ కాంగ్రెస్లో చేర్పించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ సొంత గ్రామమైన నారాయణపురంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయటం కరివేద సుధాకర్ రాజకీయ చతురతకి నిదర్శనం అంటున్నారు. ఈ సందర్భంగా కరివేద సుధాకర్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే నారాయణపురంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాయన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హవా






**- స్పష్టమైన మెజార్టీతో అధికార పార్టీ**
**- 14 పంచాయతీలు 9 కాంగ్రెస్ వశం**
**- బిఆర్ఎస్:2 సిపిఐ: 2 సిపిఎం: 1 కైవసం.**
**- ప్రశాంతంగా ముగిసిన మొదట విడత పంచాయతీ ఎన్నికలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సత్యనారాయణ, డిసెంబర్ 12 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల ఫలితాలు గురువారం వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మరియు దాని మిత్రపక్షాల అభ్యర్థులు స్పష్టమైన ఆధిక్యాన్ని కనబరిచారు.

**ముఖ్య గెలుపు వివరాలు:**

మణుగూరు మండలం సమితి సింగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కలబోయిన మాధవరావు విజయం సాధించారు. ఆయన తన సమీప ప్రత్యర్థిపై 484 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. అలాగే, మండలంలోని వివిధ గ్రామపంచాయతీల్లో గెలుపొందిన ప్రధాన అభ్యర్థుల వివరాలు కింద ఇవ్వబడ్డాయి:
లంక మల్లారం: కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పూనెం రమేష్ %-% 247 ఓట్ల మెజారిటీతో గెలుపు.రామాంజవరం: సీపీఐ (కాంగ్రెస్ పొత్తు) అభ్యర్థి కలం కల్పన గెలుపు.కూనవరం: కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎనిక శ్వేత %-% 458 ఓట్ల మెజారిటీతో గెలుపు.తిర్లాపురం: కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిని పాయం చిట్టెమ్మ %-% 107 ఓట్ల మెజారిటీతో గెలుపు.సాంబయ్య గూడెం: సీపీఐ (కాంగ్రెస్ పొత్తు) అభ్యర్థి చీడేమ్ ఉషారాణి %-% 153 ఓట్ల మెజారిటీతో గెలుపు.గుట్టమల్లారం: కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కారం పూజిత గెలుపు.తోగ్గుడెం: కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మడకం కృష్ణ %-% 6 ఓట్ల స్వల్ప మెజారిటీతో గెలుపు. విప్పల సింగారం: కాంగ్రెస్ అభ్యర్థి పాల్వంచ రాములు విజయం.బుగ్గ: కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి శెట్టిపల్లి మాధవి %-% 82 ఓట్ల మెజారిటీతో గెలుపు.కట్టుమల్లరం: కాంగ్రెస్ అభ్యర్థి జిగిడి ప్రసాద్ %-% 26 ఓట్ల తేడాతో గెలుపు.

**ఇతర పార్టీల విజేతలు:**

పగిడేరు: సీపీఎం సర్పంచ్ అభ్యర్థి కుంజా శ్రావణ్ కుమార్ రాజా %-% 612 ఓట్ల మెజారిటీతో అత్యధిక మెజారిటీలలో ఒక దాన్ని నమోదు చేసుకున్నారు.ముత్యాలమ్మ నగర్: బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొమరం జంపేశ్వరి గెలుపు.దమ్మక్క పేట: బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మడి స్వరూప విజయం.కట్టుమల్లరం పంచాయతీ సర్పంచ్ జిగిడి ప్రసాద్ 26 ఓట్లతో విజయం సాధించారు సర్పంచులు మాట్లాడుతూ ఈ గెలుపులో తమకు అండగా నిలబడిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## సమితి సింగారం సర్పంచ్-ఉపసర్పంచ్‌లను అభినందించిన ఎమ్మెల్యే పాయం

**- మణుగూరులో కొత్త సర్పంచ్ బృందానికి ఎమ్మెల్యే పాయం ఆశీర్వాదం**
**- సమితి సింగారం విజేతలతో సమావేశమైన పాయం వెంకటేశ్వర్లు**
**- మంచి పాలనపై దిశా నిర్దేశం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు, డిసెంబర్ 12 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని క్యాంపు కార్యాలయంలో పినపాక నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని మణుగూరు ప్రజా భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన సమితి సింగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థుల్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూగ్రామాభివృద్ధి, పారదర్శక సుపరిపాలన, ప్రజలతో సన్నిహితంగా పనిచేయాలని విజేతలకు సూచించారు. సమితి సింగారాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడంలో ప్రభుత్వం పూర్తి స్థాయి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు శివ సైదులు, సీనియర్ నాయకులు దొబ్బల వెంకటప్పయ్య, సామా శ్రీనివాసరెడ్డి, ఎస్. గణేష్ రెడ్డి, ఏ.యం. చారీ, బొజ్జా త్రిమూర్తులు, ఎండి యాకూబ్ అలీ, బుర్ర సదానందం, నీలకంఠేశ్వర ఆలయ చైర్మన్ కూచిపూడి బాబు, మహిళా కమిటీ సభ్యులు ఆముదాల సరస్వతి, వేముల స్వరూప, మంగమ్మ, దేవి, మౌనిక, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## అడేగామ(కే) సర్పంచ్‌గా రేసుఅనసూయ పోతరెడ్డి

ఇచ్చోడ డిసెంబర్ 12 (నిజం చెపుతాం) మండల కేంద్రంలోని అడేగామ(కే) గ్రామపంచాయతీ సర్పంచ్ గా రేసు అనసూయ పోతరెడ్డి గణ విజయం సాధించారు. బరిలో ఇద్దరు పోటీల చేయగా పోత రెడ్డి మొత్తం ఓట్లు 1226 పోలింగ్ అయినవి 788 ఓట్లు ప్రత్యర్థి అభ్యర్థి 409 కాగా 379 భారీ మెజారిటీతో రేసుఅనసూయ పోతిరెడ్డి గెలుపొందారు ఉప సర్పంచ్ గా బద్దం రామ్ చందర్ రెడ్డి నీ ఎన్నుకున్నారు. అదేవిధంగా వార్డ్ నెంబర్ యూనియన్ మాస్ అయినా బరుకుంట సుజాత ఎర్రయ్యలు గ్రామ మైసమ్మ ఆలయంలో సర్పంచ్ ను, ఉప సర్పంచ్ కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్శనాల పోశెట్టి, బరుకుంట ధర్మన్న, శంకర్, లక్ష్మన్న, నల్ల గంగన్న, మాజీ ఎంపిటిసి కొత్తూరు సుజాత, వెంకమ్మ, గౌరు బాయ్, సుకుమార్, గంగుబాయి, వార్డ్ నెంబర్ గతం నరేందర్ కుమార్, సాయన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ అభ్యర్థి కిమద్దతుగా విస్తృత ప్రచారం చేసిన కాంగ్రెస్ శ్రేణులు



హుజుర్ నగర డిసెంబర్ 12 నిజం చెపుతాం న్యూస్ గోపాలపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నందిగామ వీరబాబుకి మద్దతుగా ప్రచారం నిర్వహించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగాని నాగన్న గౌడ్ ఈసందర్భంగా నాగన్న గౌడ్ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారుఅలాగే గ్రామంలో 8వ వార్డులో పర్యటించి ప్రజల నుంచి పలు సమస్యలు వీని ఎలక్షన్ కోడ్ అయిపోగానే గౌరవ మంత్రివర్యులు కెప్టెన్ శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్ళి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి నందిగామ వీరబాబు గ్రామ శాఖ అధ్యక్షులు చీకురి అంజయ్య.మాజీ సర్పంచ్ శాసనాల నాగ సైదయ్య.. యంగళ్ రెడ్డి రామచంద్రారెడ్డి బిజెపి నాయకులు అంభళ్ళ నరేష్ ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య... షేక్ బందేల్లి. చీకురి మల్లిఖార్జున్.. కాల్వ పెద్ద వెంకటేశ్వరావు. చీకురి గోవింద రావు. కాల్వ రంగయ్య. చీకురి రామయ్య. వేలిశెట్టి ఆంజినేయులు. నిడిగోండ అశోక్. రేమిడాల నర్సింహారావుకాల్వ వేంకటేశ్వరావు. వేలిశెట్టి వేంకటేశ్వరావు. సిద్దేల నాగయ్యనందిగామ కిషోర్. పోదిల రంగ. తదితరులు పాల్గొన్నారు

## రెండు మరియు మూడో విడత ఎన్నికల్లో పోటీ చేస్తున్న సిపిఐ సర్పంచి మరియు వార్డ్ మెంబర్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించండి..

**- చిలుకూరు మండల కేంద్రంలో దొడ్డ కుటుంబానిది అసమాన త్యాగాల చరిత**
**-సర్పంచిగా దొడ్డ మణి రమేష్ ను గెలిపించండి**
**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



సూర్యాపేట జిల్లాలో ఈనెల 14 మరియు 17 తేదీలలో జరగనున్న రెండో విడత మరియు మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్న సిపిఐ పార్టీ సర్పంచి అభ్యర్థులను మరియు వార్డ్ మెంబర్లను సిపిఐ మిత్రపక్షాల అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ మరియు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నాడు వారు చిలుకూరు మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన భారీ ర్యాలీలో పాల్గొని ప్రసంగిస్తూ... సూర్యాపేట జిల్లాకు తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక స్థానం ఉన్నదని దొడ్డ నరసయ్య బొమ్మగాని ధర్మభిక్షం భీమిరెడ్డి నరసింహారెడ్డి మల్లు స్వరాజ్యం దేవులపల్లి వెంకటేశ్వరరావు ఉప్పల మాల్సూర్,దొడ్డ నారాయణరావు చింతలపూడి రాములు లాంటి మహోన్నత చరిత్ర కల నాయకులు జన్మించారని అలాగే చిలుకూరుకు విశిష్ట స్థానం ఉన్నదని అష్టమాంధ్ర మహాసభకు ఆతిధ్యమిచ్చిన ఈ నేలపై ఎర్రజెండా ఎగరాలంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలతో పాటు అగ్రవర్ణాలలోని అభ్యుదయవాదులు నిరుపేదలు ప్రజాస్వామ్యవాదులు ప్రజాతంత్ర వాదులు విద్యార్థులు యువజనలు కార్మికులు కర్షకులు మహిళలు రైతులు వ్యవసాయ కార్మికులు అన్ని వర్గాల ప్రజలు సిపిఐ పార్టీ అభ్యర్థి దొడ్డా మణి రమేష్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. చిలుకూరు తో పాటు జెర్రిపోతుల గూడెం నారాయణపురం చింతలపాలెం శాంతినగర్ అల్వాలపురం రంగాపురం గానుగ బండ వరదాపురం గ్రామాలలో సిపిఐ పార్టీ అభ్యర్థులు సర్పంచ్ లుగా పోటీ చేశారని అలాగే అనేక గ్రామాల్లో వార్డు మెంబర్లుగా ఉప సర్పంచ్ లు గా పోటీ చేస్తున్నారు అని ఆయా గ్రామాలలో సిపిఐ మిత్ర పక్షాలను కూడా అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు ప్రచారంలో సర్పంచి అభ్యర్థి దొడ్డ మణి రమేష్ సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యుడు సాయబెల్లి, సిలివేరు ఆంజనేయులు గీత పరివారాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ కోటయ్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డ వెంకటయ్య బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు కస్తూరి సైదులు ఎస్కే హుస్సేన్ శ్రీకాకుళం బ్రహ్మం కాటూరి అంకులు బాలబోయిన రాంబాబు సోపాల కవిత దొడ్డ నాగేశ్వరరావు సిరాపురపు శ్రీనివాస్, పాల్గొన్నారు

## ప్రచారాన్ని స్పీడ్ పెంచిన కూటమి పార్టీ సర్పంచ్ అభ్యర్థి వేమూరి సురేష్

**- కత్తెర గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థనసురేష్.**



చిలుకూరు, డిసెంబర్ 12(నిజం చెపుతాం)కూటమి పార్టీలు బలపరిచిన గ్రామ పంచాయతీ సర్పంచిగా ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి వేమూరి సురేష్ అన్నారు. శుక్రవారం గ్రామములో పెద్ద ఎత్తున వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ చిలుకూరు మండలం కట్ట కొమ్ముగూడెం (రామాపురం) గ్రామపంచాయతీఎన్నికల్లో కూటమి సర్పంచ్ అభ్యర్థిగా వేమూరి సురేష్ అనే నేను పోటీ చేస్తున్నాను ఎన్నికల గుర్తు కత్తెర పై గ్రామ ప్రజలు అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్లతో గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల ,నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు తన గుర్తు కత్తెర గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జనపనేని కృష్ణారావు, అయినాల ఉపేందర్, ఎస్కే పాషామియా, తిప్పిరి శెట్టి బసవయ్య, అలసగాని బ్రహ్మం వెమూరి రామారావు, వేముల వెంకయ్య పుల్లూరి అచ్చయ్య కట్టుకోల వెంకన్న వేమూరి నాగేశ్వరరావు, పుల్లూరి శ్రీనివాస్ రావు, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారాన్ని జోరు పెంచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మందుల నాగయ్య

**- రేంచి గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థన.**



కోదాడ రూరల్, డిసెంబర్ 12( నిజం చెపుతాం )కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రామపంచాయతీ సర్పంచిగా ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి మందుల నాగయ్య అన్నారు. శుక్రవారం గ్రామములో పెద్ద ఎత్తున వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ గుడిబండ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా మందుల నాగయ్య అనే నేను పోటీ చేస్తున్నాను ఎన్నికల గుర్తు రేంచి పై గ్రామ ప్రజలు అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్లతో గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల ,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు తన గుర్తు రేంచి గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే రఫీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కామగిరి గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన నిమ్మల సుప్రియ సుధాకర్ రెడ్డి

**- సన్మానించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్**



ఇచ్చోడ డిసెంబర్ 12(నిజం చెపుతాం): నేరడిగొండ మండల కేంద్రంలోని శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ఇచ్చోడ మండలంలోని కామగిరి గ్రామ సర్పంచ్ నిమ్మల సుప్రియ సుధాకర్ రెడ్డి అలాగే ఉప సర్పంచ్ కనక విజయ కాంత, ఎన్నిక కావడంతోఎన్నికైన సర్పంచ్,ను ఉపసర్పంచ్ ను సన్మానించి అభినందించారు. గ్రామ అభివృద్ధికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యసాగర్ రెడ్డి,నక్కల రమణారెడ్డి,నిమ్మల పోతారెడ్డి కినీ విద్యాసాగర్ రెడ్డి,నవీన్ రెడ్డి కనక రామేశ్వర్ ,సురేందర్ రెడ్డి భాస్కర్, రాందాస్, శ్యామ్ రావు,లచ్చు, ఉండేవ్,పాపాజి,అనిల్,విద్యాసాగర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన యునానిమస్ సర్పంచ్



**- కండువా కప్పి ఆహ్వానించిన బోథ్ ఎమ్మెల్యే**

నేరడిగొండ డిసెంబర్ 12( నిజం న్యూస్, రిపోర్టర్, ):నేరడిగొండ మండలంలోని నాగ మల్యాల్ గ్రామంలో ఏకగ్రీవంగా సర్పంచ్ ఎన్నికైన గోడం నందిని అమృత్ మరియు ఉప సర్పంచ్ గంగాధర్, వార్డు సభ్యులు మహేందర్, నారాయణ, రజిత, నైతం లక్ష్మీ, గుల్లే లక్ష్మీ, విజయ లక్ష్మీ, విజేశ్ తో పాటు ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోడం నందిని మాట్లాడుతూ,మా గ్రామ సమస్యలు పరిష్కరించేది అనిల్ జాదవ్ అని బీఆర్ఎస్ లో చేరడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,గ్రామ సమస్యలన్నింటికి పరిష్కారం చూపుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, రాథోడ్ సురేందర్ ఉన్నారు.

# సిమెంట్ ఇటుక పరిశ్రమ వ్యాపారంలో రానిస్తున్న, కుంట కిరణ్ కుమార్ రెడ్డి




నేరడిగొండ, డిసెంబర్ 12 (నిజం న్యూస్ ప్రతినిధి)ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల్ కుమారి గ్రామానికి చెందిన, కుంట కిరణ్ కుమార్ రెడ్డి సిమెంట్ ఇటుక పరిశ్రమ లో రానించాలన్న పట్టుదలతో, రెండు సంవంత్సరాల క్రితం పరిశ్రమను ప్రారంభించడం జరిగింది, జిల్లా కేంద్రం లో ఉన్న పరిశ్రమ కార్యాలయం నుండి, బ్యాంకు కు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన (పి ఎమ్ ఈ జి పి) పతకం కింద లోన్ (రుణం) దరఖాస్తు చేసుకోవడం జరిగింది, వారు మూడు నెలల్లోనే 35% సబ్సిడీ కింద 25 లక్షల లోన్ (రుణం) మంజూరు చెయ్యడం జరిగింది, ఆ వెంటనే తమిళనాడు కోయంబత్తూర్ మరియు విజయవాడ నుండి, పరిశ్రమ నూతనంగా తయారుచేయబడిన ట్రిబుల్ వైబ్రేషన్ (మిషిన్) యంత్రాలను తెప్పించుకొని పనులు ప్రారంభించడం జరిగింది, కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతు అన్ని తరగతుల వారు పరిశ్రమ లో రానించాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది అన్నారు, మొదటగా కూలీల కొరత ఏర్పడినప్పటికి పరిశ్రమ లో రానించాలన్న పట్టుదలతో మహారాష్ట్ర నుండి కూలీలను రప్పించి పరిశ్రమ ను ముందుకు నడిపిస్తున్నారు.

# రైల్వే శాఖ మంత్రిని కలిసిన ఎం.పీ గోడం నాగేష్ నగేష్ ...

డిసెంబర్ 12( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)ఢిల్లీ లో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిసి దక్షిణ మధ్య రైల్వే .రైల్వే బోర్డుకు పంపబడిన ఆర్మూర్ నుండి ఆదిలాబాద్ రైల్వే లైన్, రీసెంట్లీ సౌత్ సెంట్రల్ రైల్వే యొక్క డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్( డి పి ఆర్ )ఆమోదించమని అభ్యర్థించారు.



# దేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

ఇచ్చోడ డిసెంబర్ 12(నిజం చెపుతాం ):ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలో శుక్రవారం దేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ కె.శంకర్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. హాస్పిటల్ మేనేజ్మెంట్ డోంగ్రే విజయ్ మాట్లాడుతూ, అదిలాబాద్ నిర్మల్ ఆసుపత్రుల తరహాలో ఇచ్చోడ కేంద్రంలోని దేవి హాస్పిటల్ నందు ప్రజలకు అందుబాటులో పిల్లల డాక్టరు మరియు చర్మవ్యాధుల డాక్టర్ జనరల్ ఫిజీషియన్ 24 గంటలు అందుబాటులో ఉంటారని దీనిని పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చులో ట్రీట్మెంట్ అందిస్తామని తెలిపారు. ఇందులో డాక్టర్ శంకర్. డాక్టర్. రాజు యాదవ్, మేనేజ్మెంట్ డోంగ్రే విజయ్, డోంగ్రే విట్టల్, ఇచ్చోడ సర్పంచ్ కొడప జాకు,భాస్కర్ ముండే, ఆర్. గణేష్, డోంగ్రే దిలీప్, మాడవి శంకర్,తదితరులు ఉన్నారు.



# ఇంటింటా ప్రచారం అడుగడుగున జననిరాజనం

**- రమేష్ జాదవ్**

గుడిహత్నూర్ డిసెంబర్12(నిజం న్యూస్, ప్రతినిధి): గుడిహత్నూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి ఈరోజు ఇంటింట ప్రచారం నిర్వహించారు, గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పతం లో నడిపిస్తానని శపతం చేసారు, గడిచిన ఇరవై సవంత్సరాలలో తన రాజకీయ జీవితాన్ని గుడిహత్నూర్ గ్రామస్థులకు అంకితం చేసానని, ఇప్పుడు కూడా అదే మార్గం లో నడుస్తానని మాట ఇచ్చారు, గ్రామం లో ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేసి, ప్రభుత్వ పరంగా వచ్చే అన్ని రకాల అభివృద్ధి పనులను



ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు, అదే రకంగా ఎప్పటికప్పుడు మురికి కాలువలను శుభ్రపరిచి, సకాలం లో తాగు నీరు, సాగు నీరు అందిస్తానని, ప్రతి కుటుంబం ఆదారించాలని, బ్యాటు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు, ఆయన వెంట కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఉన్నారు.

# మూడోసారి కూడా అభివృద్ధికే పట్టంకట్టిన కామన్ పల్లి గ్రామస్థులు






**- 102 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థి పేరం శ్రీనివాస్**

**- ఉప సర్పంచ్ గా తేజావత్ భరత్ నాయక్ ఎన్నిక**

జన్నారం,డిసెంబర్ 12,(నిజం చెపుతాం న్యూస్)జన్నారం మండలం కామన్ పల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సరికొత్త చరిత్ర నమోదైంది.పదేళ్ల పాటు తమ కుటుంబ సభ్యులే సర్పంచ్ గా సేవలందించి,ఇప్పుడు తానే ఎన్నికల బరిలోకి దిగిన పేరం శ్రీనివాస్,అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకున్నారు.వరుసగా మూడోసారి సర్పంచ్ పీఠాన్ని తమ కుటుంబంలోనే నిలుపుకొని,శ్రీనివాస్ 'హ్యాట్రిక్' రికార్డును నెలకొల్పారు.కత్తెర గుర్తుపై బ్యాట్ గుర్తుతో బద్దలైన రికార్డులు! పేరం శ్రీనివాస్ గెలుపుకు గుర్తుగా ఉన్న 'బ్యాట్' గుర్తుతో పోలింగ్ సరళిలో రికార్డులు బద్దలయ్యాయి.గ్రామంలో మొత్తం ఓట్ల సంఖ్య:1016 పోలింగ్ అయిన ఓట్ల సంఖ్య: 849 పేరం శ్రీనివాస్ మెజారిటీ: 102 ఓట్లు ఈ భారీ మెజారిటీతో శ్రీనివాస్,గ్రామ ప్రజల్లో తనకున్న విశేష ఆదరణను మరోసారి చాటుకున్నారు.సేవా వారసత్వం: మూడు తరాల పాలన శ్రీనివాస్ విజయం కేవలం ఆయన ఒక్కరిది కాదు,వారి కుటుంబం కామన్ పల్లికి అందించిన దశాబ్దాల సేవకు నిదర్శనం.తొలి అడుగు (5 ఏళ్లు):ముందుగా శ్రీనివాస్ తల్లి,శ్రీమతి పేరం శంకరవ్వ సర్పంచ్ గా పనిచేసి గ్రామానికి మార్గదర్శకత్వం వహించారు.రెండో అడుగు (5 ఏళ్లు) ఆ తర్వాత శ్రీనివాస్ భార్య,శ్రీమతి పేరం మానస మరో ఐదేళ్లు సర్పంచ్ గా గ్రామానికి సేవలందించారు.మూడో అడుగు (తాజా విజయం):ఇప్పుడు,ఆ సేవను,అభివృద్ధి పంథాను కొనసాగించేందుకు పేరం శ్రీనివాస్ స్వయంగా సర్పంచ్ గా ఎన్నికయ్యారు.ఒకే కుటుంబం నుంచి వరుసగా మూడు సార్లు సర్పంచ్ గా ఎన్నిక కావడం అనేది కామన్ పల్లి గ్రామ రాజకీయ చరిత్రలో సువర్ణ అధ్యాయం.ఈ సందర్భంగా పేరం శ్రీనివాస్ మాట్లాడుతూ కామన్ పల్లి గ్రామ ప్రజలు నామీద నమ్మకంతో 102 ఓట్ల మెజారిటీతో కామన్ పల్లి గ్రామ సర్పంచ్ గా గెలిపించినందుకు నా గ్రామ ప్రజలకు మరియు ఎన్ని బెదిరింపులు వచ్చిన మా గెలుపుకు కృషి చేసిన నా కార్యకర్తలకు పాదాభివందనాలు తెలియజేస్తున్నానన్నారు.ఇచ్చిన మాట నిలుపుకుంటూ,గ్రామభివృద్ధికి కృషి చేస్తానని ఎవరికీ ఏ ఆపద వచ్చిన నా ప్రాణం అడ్డు వేస్తానని మాటిస్తున్నానన్నారు.

# ఎన్నికల నియమాలను పాటించాలి

**- లోకేశ్వరం ఎస్ఐ అశోక్**



డిసెంబర్ 12 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల, 200 మీటర్ల వద్ద 144 సెక్షన్ అమలు, ప్రజల గుమి గూడి ఉండరాదు. సెల్ ఫోన్లు, వాటర్ బాటిల్స్, ఇంకు బాటిల్స్, పోలింగ్ కేంద్రాన్ని లోనికి అనుమతి లేదు.పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ పద్ధతిని పాటించాలి. రెచ్చగొట్టే వాక్యలు, సోషల్ మీడియాలో గొడవలకు దారి తీసేలా పోస్టులు చేసిన వారిపై పోలీసు చర్యలు తప్పవు.ఎన్నికల తర్వాత అదే రోజు విజయోత్సవ ర్యాలీలు చేయరాదు, సంబంధిత అధికారుల అనుమతితో నిర్ధారించిన రోజు నిర్వహించుకోవాలి.విజయ అనంతరం అదే రోజు టపాకాయలు పేల్చరాదు.గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మండలంలో జరిగే ప్రతి ఒక్క గ్రామంలో పోలీసు లు సూచించిన నియమాలను పాటించాలని లోకేశ్వరం %ూ×% అశోక్ తెలిపారు. పంచాయతీ ఎన్నికల ను ప్రశాంత వాతావరణంలో మరియు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. ప్రజలు ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని, ప్రజల అనవసరంగా గుమిగూడి ఉండరాదని తెలిపారు.పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, ఆయుధాలు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు.

- పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ పద్ధతిని పాటించి పోలీసులకు సహకరించాలన్నారు.
- పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ కేంద్రాలలోనికి అనుమతి ఇస్తారని తెలిపారు.
- వాట్సాప్ నందు సోషల్ మీడియా నందు ఇతరులకు రెచ్చగొట్టేలా కించపరిచేలా పోస్టులు పెట్టిన వారిపై పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.
- ఎలాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని, గొడవలకు, అల్లర్లకు పాల్పడకూడదు .
- ఎన్నికలు పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని, అధికారుల అనుమతితో నిర్ధారించిన రోజులలో అనుమతి తీసుకుని నిర్వహించుకోవాలి.
- విజయోత్సవ ర్యాలీలలో టపాకాయలు పేల్చరాదు.సున్నితమైన ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహిస్తూ ప్రజలలో పోలీసుల పట్ల ధైర్యం నమ్మకం పెంపొందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేయడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కఠినమైన చర్యలతో విధులను నిర్వహిస్తారు అని తెలిపారు.

# నిర్మల్ లో నవోదయ పరీక్ష ఏర్పాటు పూర్తి..





డిసెంబర్ 12 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ లో శనివారం జరగనున్న నవోదయ పరీక్షకు ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 11:30 నుండి పగలు 1.30 వరకు జరుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందుగానే చేరుకోవాలని ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదని స్పష్టం చేశారు .ప్రతి విద్యార్థి హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డును వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ పరీక్షకు నిర్మల్ జిల్లాలో 1552 మంది విద్యార్థులు హాజరగుతున్నట్లు వెల్లడించారు. భైంసా ప్రాంత విద్యార్థులకు భైంసాలోని ఆల్ ఫోర్స్ ,వేదం, వాసవి పాఠశాలలు పరీక్ష కేంద్రాలుగా యున్నవని,నిర్మల్ ప్రాంత విద్యార్థులకు నిర్మల్ లోని సెయింట్ థామస్ హై స్కూల్, విజయ హై స్కూల్లో పరీక్ష కేంద్రాలు కలవని ,ఖానాపూర్ ప్రాంత విద్యార్థులకు నిర్మల్ దివ్య నగర్ లోని వాసవి హై స్కూల్ పరీక్ష కేంద్రంగా యున్నవని తెలియజేశారు .24 మంది విద్యార్థులకు చొప్పున కేటాయించినట్లు పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరింటెంట్ తో పాటు కాగజ్ నగర్ లోని నవోదయ విద్యాలయానికి చెందిన లెక్చరర్లు సెంటర్ లేబర్ అబ్జర్వర్లుగా నియమించబడ్డారని చెప్పారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు లో ఉంటుందని ,జిరాక్స్ సెంటర్లు మూసివేయబడి ఉంటాయని వెల్లడించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ సిబ్బందితోపాటు, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు .శుక్రవారం పరీక్ష కేంద్రాలను నిర్మల్ జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ మూడారపు పరమేశ్వర్ సందర్శించి, ఏర్పాట్లను పర్యవేక్షించారు .ఇన్విజిలేటర్లకు సూచనలు అందజేశారు.

# జిహెచ్ఎంసి వార్డుల పునర్విభజనపై బిజెపి ఆగ్రహం...

గండిపేట్, డిసెంబర్ 12 (నిజం చెపుతాం): జిహెచ్ఎంసి వార్డుల పునర్విభజనతో పెంచిన వార్డులపై భారతీయ జనతా పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జిహెచ్ఎంసి ఖైరతాబాద్ కార్యాలయంలో బిజెపి నాయకులు, కార్వాన్ డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్ ఆల్వాల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ జిహెచ్ఎంసి వార్డుల పునర్విభజన పూర్తిగా ఎంఐఎం పార్టీకి అనుకూలంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం జిహెచ్ఎంసి వార్డుల పునర్విభజనను బేషరతుగా ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో నాగేంద్ర ప్రకాష్ రెడ్డి, పాండు, సతీష్ తో పాటు భాజపా నాయకులు ఉన్నారు.



# "ఆర్జీయూకేటీ విద్యార్థినికి జాతీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో చోటు"







డిసెంబర్ 12 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)ఆర్జీయూకేటీ బాసర పియుసి మొదటి సంవత్సరం విద్యార్థిని వి.వాగ్దేవికి, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ వారు నిర్వహించిన బాల వైజ్ఞానిక ప్రదర్శనలో చోటు దక్కింది. ప్రాంతీయ విద్యా సంస్థ భోపాల్ లో నవంబరు 18 నుండి 23 వరకు జరిగిన రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో తను తయారుచేసిన వైజ్ఞానిక ఆవిష్కరణకు గాను ప్రశంస పత్రాన్ని సంపాదించుకుంది. ఈ సందర్భంగా ఆర్జీయూకేటీ ఉపకులపతి ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్, ఓ.ఎస్.డి. ప్రొఫెసర్ ఈ. మురళీధర్షన్ లు విద్యార్థినిని అభినందించారు. భవిష్యత్తులో వాగ్దేవి మరిన్ని ఆవిష్కరణలు చేసి విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని వారు అన్నారు. అందుకు కావాల్సిన సహాయ సహకారాలను విశ్వవిద్యాలయం అందిస్తుంది అన్నారు. ఆర్జీయుకెటి విద్యార్థులు అని రంగాలలో ముందుండాలని వారు ఆకాంక్షించారు. వాగ్దేవి కనుగొన్న"బహుళ ప్రయోజన పంట రక్షకము" రైతులకు పర్యావరణ అనుకూలంగా ఉంటుంది. పంటల నిర్వహణలో రైతులు ఎదుర్కొనే అనేక సమస్యలకు ఇది ఒక పరిష్కారాన్ని అందిస్తుంది. ఈ పరికరానికి అమర్చిన కూలర్ ఫ్యాన్ గాలి దిశను అనుసరించి తిరుగుతు శబ్దాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఆ శబ్దం కారణంగా పక్షులు మరియు కోతులు పంటలకు దగ్గరగా రావు. అలాగే కంట్రోల్ బాక్స్‌లో ఏర్పాటు చేసిన సౌర దీపం వెలుతురు వల్ల హానికర కీటకాలు దీపం వైపు ఆకర్షించబడి సబ్బు నీటితో ఉన్న తొట్టిలో పడి చనిపోతాయి. దీనివల్ల పురుగుమందుల వినియోగం తగ్గుతుంది. ఇది వాయిస్ రికార్డర్ మరియు మోషన్ సెన్సర్‌ను కూడా కలిగి ఉంటుంది, ఇవి రాత్రి సమయంలో మానవ రక్షణ లేకుండానే జంతువుల నుండి పంటలను కాపాడుతాయి. రైతులు ఇప్పటి రోజుల్లో పాము కాట్ల సమస్యలను ఎదుర్కొంటున్నందున ఇందులో ఫస్ట్ ఎయిడ్ కిట్ కూడా ఉంటుంది, ఇది వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అలాగే ఇందులో మట్టి తేమ కిట్ కూడా ఉంది, దీని ద్వారా మట్టి తేమను మరియు మడి పి.హెచ్. విలువను కొలవవచ్చు.ఈ కార్యక్రమంలో డీన్లు డా. ఎస్. విఠల్, ఎస్. శేఖర్ .బాలకృష్ణ పాల్గొన్నారు.

# వ్యాపారం పేరుతో కోటికి పైగా ఎగనామం పెట్టే ప్రయత్నం

### - న్యాయం చెయ్యాలంటూ బాధితుడు విజ్ఞప్తి

సోమాజిగూడ, డిసెంబర్ 12(నిజం చెప్తాం): తన దగ్గర ఒక సంవత్సరం నుండి మొక్కజొన్న ముప్పై లారీల లోడ్ తీసుకొని, ఒక కోటి ఏనభై తొమ్మిది లక్షల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా, సెటిల్ మెంట్ పేరుతో రెండు నెలల క్రితం ఆరామ్ ఘర్ లోని వారి ఇంటికి పిలిచి ముగ్గురు సోదరులు డబ్బులు ఇవ్వకుండా చివరికి తనపైనే అక్రమాలకు, బెదిరింపులకు దిగుతున్నారని న్యాయం చెయ్యాలని బాధితుడు రామకృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం లోని చిక్ బళ్లాపూర్ పెరే సంద్రంలో తాను మొక్కజొన్న వ్యాపారం చేస్తానని, రైతుల నుండి మొక్కజొన్న కొనుగోలు చేసి హైదరాబాద్ ఆరామ్ ఘర్ కు చెందిన ముగ్గురు సోదరులు అక్బర్, నాసిర్, అహ్మద్ లకు చెందిన రెండు కంపెనీ లకు విక్రయిస్తానని తెలిపారు. ఐతే తొమ్మిది లారీల మొక్కజొన్న లోడ్ ను తాను పంపాక తనకు చెల్లించాల్సిన నగదులో ఒక కోటి ఎనభై తొమ్మిది లక్షల రూపాయలు ఇంకా ఇవ్వాల్సి ఉందని, ఆ సొమ్మును చెల్లించమని అడిగితే, ఆరామ్ ఘర్ లోని తన ఇంటికి వచ్చి డబ్బులు సెటిల్మెంట్ చేసుకోవాలని పిలిపించుకున్న పిదప, తనకు డబ్బులు ఇవ్వాల్సింది పోయి తన పైనే కేసులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. తాను చాలా మంది రైతుల వద్ద నుండి సేకరించిన మొక్కజొన్న లోడ్ లకు సంబందించి వారికి నగదు చెల్లించాల్సి ఉందని, తన లోడ్ కొనుకున్న ఈ సోదరులు డబ్బులు ఇవ్వకుండా బెదిరింపులకు గురి చేస్తున్నారని, తాను ఇప్పటి వరకు ఎన్ని పోలీస్ స్టేషన్లు తిరిగినా తనకు న్యాయం జరగట్లేదని ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తనకు న్యాయం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.




# నాన్న మీ జ్ఞాపకం మధురం- ఎప్పటికీ మీ స్ఫూర్తి పదిలం

శేరిలింగంపల్లి, డిసెంబర్ 12 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి లోని మసీద్ బండ గ్రామం నాటి ఉమ్మడి ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఆయుపట్టుగా గుర్తింపు పొందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కీ ఎం శే సత్యనారాయణ పరమపదించి నేటి 26 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారి తనయులు, కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. రాజకీయాల్లో వారి ఆశయ సాధనకు ద్వితీయ కుమారుడు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ క్రియాశీల రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి అందిస్తున్న సేవలు విదితమే. వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సోదరుడు శేరిలింగంపల్లి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఎం. భిక్షపతి యాదవ్ తో పాటు వివిధ రంగాలలోని పలువురు ప్రముఖులు హాజరై నివాళులు ఘనంగా అర్పించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మీడియా తో ప్రత్యేకంగా మాట్లాడుతూ సత్యనారాయణ సేవా సమితి పేరున తాను చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలను వివరించారు. సత్యనారాయణ భౌతికంగా మనకు దూరమైన ప్రజల సత్తన్నగా కుమారుడిగా ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తానని తెలిపారు.







# అభివృద్ధి చేస్తా అవకాశం ఇవ్వండి

### - బోథ్ -సర్పంచ్ అభ్యర్థి కుర్మే అన్నపూర్ణ మహేందర్

నేరడిగొండ /బోథ్ డిసెంబర్ 12(నిజం న్యూస్, రిపోర్టర్ ):బోథ్ గ్రామ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుర్మే అన్నపూర్ణ మహేందర్ గారు ఈరోజు గ్రామంలోని ప్రధాన ప్రాంతాలను పర్యటించారు. ప్రత్యేకంగా బోథ్‌లోని పలు మసీదులను సందర్శించి, సమాజ పెద్దలు, స్థానిక నాయకులతో మర్యాదపూర్వక సమావేశాలు నిర్వహించారు.గ్రామ అభివృద్ధి, మౌలిక వసతులు, తాగునీరు, రోడ్లు, విద్య%-%ఆరోగ్య సమస్యలపై ప్రజలు తమ సూచనలు తెలియజేయగా, మహేందర్ వాటిని శ్రద్ధగా విని స్పందించారు. గ్రామానికి అవసరమైన సేవల గురించి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల వివరాలను కూడా సమావేశంలో పంచుకున్నారు.కుర్మే అన్నపూర్ణ మహేందర్ మాట్లాడుతూ,బోథ్ గ్రామ అభివృద్ధి ప్రయాణంలో ప్రజల అభిప్రాయాలు ఎంతో విలువైనవి. గ్రామ అభివృద్ధి కోసం అందరి భాగస్వామ్యం అవసరం అని పేర్కొన్నారు.పర్యటనలో కాంగ్రెస్ స్థానిక నాయకులు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# నేటి నుంచి 27 వరకు ఆట సేవ డేస్

సోమాజిగూడ, డిసెంబర్ 12(నిజం చెప్తాం): అగ్రరాజ్యం అమెరికాలో స్థిరపడ్డ తెలుగు వారితో ఏర్పడ్డ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో నేటి నుంచి ఈ నెల 27 వరకు తెలుగు రాష్ట్రాలలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు జయంత్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సేవా కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్ ను ఎలక్టెడ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, నర్సిరెడ్డి సాయి, తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు అభ్యసించి అగ్రరాజ్యంలో స్థిరపడ్డా మాతృభూమిపై ప్రేమతో 35 ఏళ్ల క్రితం తమ సంఘం ఆవిర్భవించిందని చెప్పారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలలతో తెలుగు వారికి అన్ని రకాలుగా సేవలు చేయాలన్న లక్ష్యంతో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. హైదరాబాదు విశాఖపట్నం తో పాటు గ్రామీణ మండల ప్రాంతాలలో కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. ఈ ఏడాది మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై యువతకు అవగాహన కల్పించే నిమిత్తం ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ రాష్ట్ర మంత్రులు హాజరవుతారని చెప్పారు. ఈనెల 27న రవీంద్ర భారతిలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమం తో కార్యక్రమాలు ముగుస్తాయని చెప్పారు.




# నాలాను కబ్జాదారుల నుండి రక్షించాలి

శేరిలింగంపల్లి, డిసెంబర్ 12 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ లో నాళాలు పై అక్రమంగా ఇల్లులు నిర్మిస్తున్నారు, స్థానికులు, కాలనీ వాసులు ప్రియదు చేసిన పాటించుకొని అధికారులు ఈ ప్రభుత్వ నాలా ను ఆక్రమిస్తూ ధర్జాగా సొమ్ము చేసుకుంటున్నారు, ఈ విధంగా ప్రభుత్వ ఆస్తులని కబ్జా చేస్తూ ప్రభుత్వ ఆదాయని గండి కొడుతున్నారు, కావున ప్రభుత్వ స్థలని కబ్జా చేసిన అక్రమార్కుల నుండి ఈ నాలాను రక్షించాలని కాలనీవాసులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు . నాలాలను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కాలనీవాసులు కోరుతున్నారు.





# అంబర్‌పేట్ డివిజన్- రఘునాథ్ నగర్‌లో పర్యటించిన కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్






అంబర్పేట్ : డిసెంబర్12( నిజం చెబుతాం )అంబర్‌పేట్ కార్పొరేటర్ శ్రీ ఇ. విజయ్ కుమార్ గౌడ్ రఘునాథ్ నగర్ ప్రాంతంలో పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా బస్తీ ప్రజలతో మాట్లాడిన ఆయన, ప్రాంతంలో చెత్తాచెదారం పేరుకుపోయినట్లు తెలిసిన వెంటనే సంబంధిత సిబ్బందిని పిలిపించి చెత్తను తరచుగా తొలగించేలా సూచనలు ఇచ్చారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రజలు కూడా చెత్తను కేవలం చెత్త సేకరణ బండ్లలోనే వేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏ పాషా, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నజైయ్ ముదిరాజ్, బొట్టు మహేష్ గౌడ్, సంతోష్ చారి, స్థానిక నేతలు అరుణ్ కుమార్, సాయి, చెడ్డిపల్లి జగన్, భాస్కర్, కిషోర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక జీవనశైలికి మరింత చేరువగా ఆయుర్వేదం.. సరికొత్త కార్యక్రమంతో డాబర్




సోమాజిగూడ, డిసెంబర్ 12(నిజం చెప్తాం): ఆయుర్వేదాన్ని ఆధునిక జీవనశైలికి మరింత చేరువ చేసేందుకు, ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ వహించే యువ తరానికి మరింత దగ్గరయ్యేందుకు ఒక వ్యూహాత్మక కార్యక్రమంతో ముందుకొచ్చింది ప్రపంచంలోనే అతిపెద్ద ఆయుర్వేద ఆరోగ్య సంరక్షణ సంస్థ డాబర్ ఇండియా లిమిటెడ్. ప్రపంచవ్యాప్తంగా సమగ్ర ఆరోగ్యంపై ఆసక్తి పెరుగుతోన్న నేపథ్యంలో.. డాబర్ సంస్థ మూడు ప్రధానమైన అంశాలపై దృష్టి సారించింది. ప్యాకేజింగ్ ను ఆధునీకరించడం, 'ఆయుర్వేద సంవాద్' ద్వారా అవగాహన కల్పించడం, ఆరోగ్య శిబిరాల ద్వారా సామాజిక సేవ అనే అంశాలపై దృష్టి పెట్టింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డాబర్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ హెడ్-ఎథికల్స్ డాక్టర్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ, "డాబర్ తన మొత్తం ఆయుర్వేద ఔషధాలు, ఎథికల్ ఉత్పత్తులను కొత్త, ఆధునిక ప్యాకేజింగ్‌లో విడుదల చేసింది. కొత్త డిజైన్‌లో బోల్డ్ బ్రాండ్ గుర్తింపు, కనువిందైన రంగుల కలయికతో మెరుగైన చదవగలిగే అక్షరాలతో ఉంటుంది. ఇది బలమైన ఉనికిని, వినియోగదారులతో బలమైన అనుసంధానాన్ని కల్పిస్తుంది. ఈ మార్పు సంప్రదాయాన్ని ఆధునిక సౌందర్యంతో మేళవిస్తూ, ఆయుర్వేద ప్రామాణికతను కాపాడే డాబర్ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది" అని అన్నారు."ఆయుర్వేదం కేవలం పురాతన సంప్రదాయం మాత్రమే కాదుబీ డాబర్‌లో మాకు అది ఆధునిక శాస్త్రం. ఈ మహోన్నత జ్ఞానానికి మేము కాపలాదారులమే కానీ, దాని ప్రయోజనాలను ఘనమైన ఆధారాలతో నిరూపించే బాధ్యత కూడా మాదే. అందుకే పురాతన గ్రంథాల జ్ఞానాన్ని అత్యాధునిక పరిశోధన, క్లినికల్ ట్రయల్స్, కఠిన నాణ్యతా పరీక్షలతో మేళవిస్తాము. మా ఉత్పత్తులు 'వారసత్వంతో ధృవీకరించబడినవి, శాస్త్రంతో సమర్థించబడినవి'. సంప్రదాయం-ఆధునిక ఆధారాల మేళవింపే ఈ కలయికే ఆయుర్వేదాన్ని నేటి కొత్త తరానికి నమ్మదగినదిగా, ప్రభావవంతంగా మారుస్తోంది" అని డాక్టర్ ప్రసాద్ అన్నారు. ప్రాకృతిక, నివారణాత్మక ఆరోగ్య పరిష్కారాలను ఎక్కువగా కోరుకుంటున్న వినియోగదారులకు అనుగుణంగా, డాబర్ బహుముఖ విధానం ఆయుర్వేదం కేవలం సంప్రదాయం మాత్రమే కాదు, నమ్మకమైన ఆధునిక ఆరోగ్య వ్యవస్థగా %-% నేటి వేగవంతమైన జీవితంలో అవిభాజ్య అంశంగా మారేలా చేస్తోందని అన్నారు.




# రోడ్డుపై ఆయిల్ జారుతున్న వాహనాలు

జడ్చర్ల డిసెంబర్ 12, (నిజం చెపుతాం) జడ్చర్ల న్యూ బస్టాండ్ సమీపంలో కర్నూల్ వెళ్లే రహదారిపై ఫోర్ సీసన్స్ రెస్టారెంట్ రోడ్ దగ్గర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ చేస్తుండగా అక్కడ కాంక్రీట్ మెషిన్ హైడ్రాలిక్ ఆయిల్ లీకేజీ వల్ల చాలా వాహనాలు జారీ కింద పడి పబ్లిక్ కి దెబ్బలు తాకడం జరిగింది. దీంతో అక్కడే ఉన్న వేరే షాప్ వాళ్ళు నెమ్మదిగా వెళ్లండని వాహనదారులని హెచ్చరిస్తున్నారు



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# అయోధ్య గ్రామ సర్పంచ్ వార్డ్ మెంబర్లకు శాలువలతో సన్మానం







**- ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్**

మహబూబాబాద్, 12,డిసెంబర్, జిల్లా ప్రతినిధి(నిజం న్యూస్)మహబూబాబాద్ మండలం అయోధ్య గ్రామంలో స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ వంకడుత్ వనిత, వీరేందర్ వార్డ్ మెంబర్ల తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు శుక్రవారం ఎమ్మెల్యే డా. మురళి నాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువా కప్పి పూలమాల వేసి సన్మానించారు గ్రామాల అభివృద్ధికి సర్పంచ్ తప్పనిసరి అని, సర్పంచ్ లేక సెంట్రల్ నిధులు విడుదల కాకపోవడం వల్ల పనులు నెమ్మదించాయని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఎన్నికలు వేగంగా నిర్వహించామని పేర్కొన్నారు%ఎ%జిల్లాలో ఐదు మండలాల ఎన్నికల్లో కాంగ్రెస్ రెండు శాతం , బిఆర్ఎస్ ఒక్క శాతం విజయాన్ని సాధించిందని చెప్పారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామాల్లో గ్రూపు రాజకీయాలకు తావివ్వకుండా ఐక్యతగా పని చేయాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్లు (4500), రెండు లక్షల రుణమాఫీ (90 శాతం మందికి), వడ్లకు రూ.500 బోనస్, రైతులకు సమయానికి యూరియా అంధక కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వల్లనే కొంత జాప్యం జరిగింది అయినప్పటికీ యూరియా సరఫరా చేసాము అందువల్లే కాంగ్రెస్‌కు ప్రజాదరణ పెరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల మధ్య ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

# కోడుగల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం



కోడుగల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారంజడ్చర్ల డిసెంబర్ 12, (నిజం చెపుతాం) శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశం మేరకు కోడుగల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సాయిరెడ్డి కత్తెర గుర్తు ఓటేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ నిత్యానందం మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం అశోక్ యాదవ్ గోప్లాపూర్ యాదయ్య మార్కెట్ డైరెక్టర్ లక్ష్మణ్ కొంగల్ యాదయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరసింహ యాదవ్ గంగా నాయక్ గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మానవత్వాన్ని చాటుకున్న ఆటో డ్రైవర్



జడ్చర్ల డిసెంబర్ 12, (నిజం చెపుతాం) ఆటో డ్రైవర్ మి. వినోద్ కుమార్ మానవత్వాన్ని చాటుకున్నారు. బర్గుపల్లి చెందిన ఆటో డ్రైవర్ వినోద్ కుమార్ ఆటోలో ప్రయాణించిన మహాత్మా గౌడ్ (బస్టాండ్ వద్ద నుండి సత్యనారాయణ టెంపుల్ సమీపంలో ఉన్న అపార్ట్మెంట్ వరకు ప్రయాణం) పొరపాటున వదిలిపోయిన పర్సు క్షేమంగా తిరిగి అందజేశారు.డిసెంబర్ 10న జరిగిన ఈ ఘటనలో, ప్రయాణం పూర్తయిన తర్వాత పర్స్ ఆటోలోనే మిగిలిపోయింది. విషయం తెలుసుకున్న వెంటనే మహాత్మా గౌడ్ గారు జడ్చర్ల ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ హాజీకి ఫోన్ చేసి వివరించారు. వెంటనే యూనియన్ ఆటో డ్రైవర్ వినోద్ కుమార్ను సంప్రదించగా, పర్స్ నిజంగానే తన ఆటోలో ఉన్నట్లు తెలిపారు. తరువాత వినోద్ కుమార్ స్వయంగా మహాత్మాగౌడ్ కుమార్తె ఇంటి వద్దకు వెళ్లి డిసెంబర్ 12న పర్సును క్షేమంగా అందజేశారు. పర్సులో ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, ఏటీఎం కార్డులు, లైసెన్స్ సహా అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్లు మరియు రూ.500 నగదు ఉన్నట్లు తెలిపారు. ఈ సంఘటనపై జడ్చర్ల ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ హాజీ, మహాత్మా గౌడ్ డ్రైవర్ వినోద్ కుమార్ నిజాయితీని కొనియాడారు.సమాజంలో ఇలాంటి నిజాయితీ గల వ్యక్తులు మరింతగా పెరగాలని ప్రజలు అభినందిస్తున్నారు.

# అంతర్గం మండలం లోనీ గ్రామాల్లో ప్రజలు,గ్రామ పెద్దలు, అభ్యర్థులతో డీసీపీ పెద్దపల్లి సమావేశం







**- ఎన్నికల శాంతి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు..పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి**

రామగుండం డిసెంబర్ 12,( నిజం న్యూస్)గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల సందర్భంగా.. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు,అంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతర్గాం మండలంలో పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ తో కలిసి, ముర్మూర్,ఎల్లంపల్లి, గోలివాడ గ్రామాలను సందర్శించి ప్రజలు, గ్రామ పెద్దలు, అభ్యర్థులతో డీసీపీ పెద్దపల్లి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా.. ప్రజలు గ్రామ పెద్దలు, పోటీ అభ్యర్థులు ఎన్నికల సమయంలో.. పాటించాల్సిన చేయవలసిన పనులు %ఆ% చేయకూడని పనుల గురించి వివరించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని,వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సమన్వయం పాటించాలని అన్నారు. గ్రామాల్లో ఏదైనా మర్షణ వాతావరణం ఉంటే పోలీసులు సమాచారం ఇవ్వాలని సూచించారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు గౌరవించి పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు మరింత ప్రశాంతంగా కొనసాగుతాయని అన్నారు.ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు.నియమ నిబంధనలు పాటించకపోతే కేసులు సైతం నమోదు అవుతాయని తెలిపారు.ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసులు సూచనలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా చట్టం అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు గాని, సమావేశాలకుగాని అనుమతి లేదని,ఇది గమనించి అందరూ సహకరించాలని గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా స్పష్టమైన సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో.. రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,అంతర్గా%శ% ఎస్సై వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీజేపీ మధ్య చీకటి ఒప్పందం



**- రంగారెడ్డి గూడలో బీఆర్ఎస్ కు వచ్చింది 13 ఓట్లే**

జడ్చర్ల డిసెంబర్ 12, (నిజం చెపుతాం) 13 ఓట్లు వచ్చిన బీఆర్ఎస్ కు ఎమ్మెల్యేను విమర్శించే హక్కు లేదుబీఆర్ఎస్ అన్ని చోట్లా అభ్యర్థులను కూడా పెట్టలేకపోయిందికాంగ్రెస్ సింగిల్ గా పోటీ చేసి 50 శాతం పంచాయితీలు గెలిచిందిలికాంగ్రెస్ నేత అనైక్యత బీఆర్ఎస్ కు అవకాశంగా మారింది ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు ఒక్క తాటిపైకి రావాలి రెండవ, మూడవ విడత ఎన్నికల్లో సత్తా చాటాలి జడ్చర్ల, డిసెంబర్ 12: తొలి విడత పంచాయితీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సింగిల్ గా పోటీ చేసారు, అయితే బీఆర్ఎస్, బీజేపీ లోపాయికారీగా ఒక్కటై పోటీ చేసాయని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి విమర్శించారు. తన సొంత గ్రామం రంగారెడ్డిగూడలో కేవలం 13 ఓట్లు మాత్రమే సాధించిన బీఆర్ఎస్ నాయకులకు తనను విమర్శించే హక్కు ఎక్కడిదని నిలదీసారు. రంగారెడ్డిగూడ ఒక్కటే తన ఊరుకాదని, నియోజకవర్గంలో ఉన్న అన్ని ఊర్లు తనవేనని పేర్కొన్నారు.తొలివిడత ఎన్నికల్లో జడ్చర్ల నియోజకవర్గ వ్యాప్తంగా 50శాతానికి పైగా పంచాయితీల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించగా బీఆర్ఎస్ చాలా చోట్ల కనీసం అభ్యర్థులను కూడా పోటీలో పెట్టలేకపోయిందని విమర్శించారు. నవాబుపేట, ఊర్కొండ, రాజాపూర్ మండలాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 50శాతం సర్పంచ్ స్థానాలను గెలుచుకున్నారని వెల్లడించారు. చాలా చోట్ల కాంగ్రెస్ పార్టీ నేతల కలహాల కారణంగా ఒకరి కంటే ఎక్కువ మంది అభ్యర్థులు పోటీ చేసిన చోట బీఆర్ఎస్ పార్టీ గెలిచిందన్నారు. ఊర్కొండ పంచాయితీలో కాంగ్రెస్ తరుపున ముగ్గురు అభ్యర్థులు పోటీ చేయగా అక్కడ కేవలం 19 ఓట్ల తేడాతో బీఆర్ఎస్ గెలిచిందని ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి ఉదహరించారు. కాగా కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య ఐక్యత లోపించిన కారణంగా తొలి విడత ఎన్నికల్లో కొన్ని పంచాయితీలను కోల్పోయిన విషయాన్ని పార్టీ నేతలు గుర్తించాలని కోరారు. ఇప్పటికైనా కలహాలు మానుకొని అందరూ మరోసారి కలిసి కూర్చుని మాట్లాడుకొని ఐక్యంగా పోటీ చేయాలని హితవు చెప్పారు. పార్టీలో అందరూ ఏకాభిప్రాయంతో పోటీ చేస్తే జరగబోయే రెండవ విడత, మూడవ విడత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులే ఘన విజయం సాధిస్తారని అనిరుధ్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# మామను కొట్టిచంపిన అల్లుడు

**- కేసునమోదు చేసిన టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**

మహబూబాబాద్, 12,డిసెంబర్, క్రైం రిపోర్టర్ (నిజం న్యూస్)టౌన్ పీఎస్ పరిధిలోని బాలాజీ హిల్స్, పాత కలెక్టర్ ఆఫీస్ ప్రాంతానికి చెందిన మృతుడు బానోత్ లాలూ నాయక్ అనే వ్యక్తి తనయొక్క కూతురైన శ్రీ సాయిలహరి అను ఆమెను కురవి మండలం, గుండ్రాతిమడుగు పెద్ద తండాకు చెందిన నిందితుడైన గూగులోత్ గాంధీ బాబు తండ్రి సీతారాం ప్రస్తుత నివాసం మిల్ట్రీ కాలనీ అను అతనికి ఇచ్చి వివాహం జరిగించినారు, వివాహం జరిగిన దగ్గరినుండి అదనపు కట్నం తేవాలని శ్రీసాయిలహరి ని తన భర్తతో పాటు అతని తల్లిదండ్రులు, ఆడపడుచులు కలిసి మానసికంగా, శారీరకంగా హింసించేవాళ్ళు, మరియు నిన్న అనగా తేది: 11-12-2025, గురువారం రాత్రి సుమారు 11:30 గం,,ల సమయంలో శ్రీసాయిలహరి తనను తన భర్త గాంధీ బాబు మరియు అత్తమామలు సీతారాం, కవితలు ముగ్గురు కలిసి కొడుతు, చంపడానికి ప్రయత్నం చేస్తున్నారని తన తండ్రి/మృతుడైన లాలూ నాయక్ కు ఫోన్ చేసి చెప్పగా, అతను తన కొడుకు ప్రదీప్ ను వెంటబెట్టుకుని మిల్ట్రీ కాలనీలోని నిందితుని ఇంటికి వెళ్లగా నిందితుడు మరియు అతని తల్లిదండ్రులు ముగ్గురు లాలూ నాయక్ మరియు ప్రదీప్ లపై దాడిచేసి చంపాలనే ఉద్దేశంతో మృతునిపై అతని కొడుకుపై మాకుమ్మడి దాడిచేస్తూ మృతుని ఛాతీపైన, ఇతర శరీర భాగాలపై ఇష్టం వచ్చినట్లు చేతులతో పిడి గుద్దులు గుద్దినారని, వారు కొట్టిన దెబ్బలవలన తన తండ్రి మరణించాడని మృతుని కుమారుడు ప్రదీప్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు పైన తెలిపిన ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలియపరచినారు.



# పవన్ కల్యాణ్ నోట 'దేఖ్ లేంగే సాలా' పాట... వీడియో ఇదిగో!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. ఈ చిత్రం నుంచి తొలి పాటను విడుదల చేసేందుకు చిత్రబృందం అన్ని ఏర్పాట్లు చేసింది. 'దేఖ్‌లేంగే సాలా' అంటూ సాగే ఈ పవర్‌ఫుల్ సాంగ్‌ను రేపు సాయంత్రం 6:30 గంటలకు విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది.ఈ మేరకు చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో ఓ ప్రత్యేక వీడియోను పంచుకుంది. ఈ వీడియోలో పవన్ కల్యాణ్, దర్శకుడు హరీశ్ శంకర్ పాట ఫైనల్ వెర్షన్‌ను చూడడం గమనించవచ్చు. పాట పూర్తయిన తర్వాత పవన్ కల్యాణ్ ఎంతో ఉత్సాహంగా ఆ ట్యూన్‌ను హమ్ చేయడం అభిమానులను ఆకట్టుకుంటోంది. "పాట చూశాక పవన్ కల్యాణ్ 'దేఖ్‌లేంగే సాలా' అని హమ్ చేయడం మొదలుపెట్టారు. రేపు సాయంత్రం 6:30 నుంచి తెలుగు ప్రేక్షకులు కూడా ఇదే పాటను హమ్ చేస్తారు" అని చిత్రబృందం ట్వీట్ చేసింది.

# రోకలి బండతో గుద్ది తండ్రిని చంపిన కొడుకు

గూడూరు ప్రతినిధి డిసెంబర్ 12 నిజం చెబుతాం గూడూరు మండలం,దామరవంచ శివారు హట్యా తండాలో చోటు చేసుకుంది.ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హట్యా తండాకు చెందినధరావత్ నందిరాం కుటుంబంతో కలిసి హైదరాబాద్లో జీవనం సాగిస్తున్నారు. ఓట్ల కోసం కుటుంబం సొంత గ్రామానికి వచ్చారు. అయితేనాందిరామ్ మద్యం తాగి వచ్చి ఇంట్లో గొడవ చేస్తుండగా నాందిరామ్ తల్లి గొడవ వద్దు పడుకోమని చెప్పినందుకు తల్లి పైన మరియు అతని కుమారుడు పై రోకలితో కొట్టడానికి రాగకుమారుడు కృష్ణ అడ్డుపడి వచ్చి అదే రోకలితో తిరిగి తన తండ్రి ఛాతిపైకొట్టడం వల్ల స్పృహ తప్పి పడిపోయాడు దీంతో వెంటనే గమనించి ఆసుపత్రికి తరలించే క్రమంలో నాందిరామ్ మృతి చెందాడు.



# అంతర్జాతీయ స్థాయిలో సింగరేణి రెస్క్యూ జట్లు విజయఢంకా మోగించాలి..


**- సీ.ఎం.డి ఎన్.బలరాం**



రామగుండం డిసెంబర్ 12,( నిజం న్యూస్)అంతర్జాతీయ స్థాయిలో కూడా సింగరేణి రెస్క్యూ జట్లు విజయ ఢంకా మోగించాలిజాతీయస్థాయిలో ఛాంపియన్ షిప్ సాధించిన సింగరేణి రెస్క్యూ జట్ల కు అభినందనలు తెలియజేసిన సీఎండీ ఎన్.బలరామ్ జాతీయస్థాయి రెస్క్యూ పోటీలలో పురుషుల టీం ఛాంపియన్ షిప్ తో పాటు, మహిళల విభాగంలో ద్వితీయ స్థానం సాధించిన సింగరేణి జట్లుఈసారి మొత్తం 20 బహుమతులతో ఆల్ టైం రికార్డ్సింగరేణి భవన్,డిసెంబర్ 11,2025.నాగ్పూర్ లో జరిగిన ఆల్ ఇండియా స్థాయి మైన్స్ రెస్క్యూ పోటీలలో పురుషుల జట్టు ఛాంపియన్ షిప్ తో పాటు, మహిళల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి మొత్తం మీద 20 బహుమతులను కైవసం చేసుకోవడం చాలా గొప్ప విషయమని ఇదే స్ఫూర్తితో త్వరలో జాంబియాలో జరిగే అంతర్జాతీయ స్థాయి పోటీలో కూడా సింగరేణి రెస్క్యూ జట్లు తమ సత్తా చాటాలని సీఎండీ ఎన్.బలరామ్ తన అభినందనలు తెలిపారు.గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సింగరేణి రెస్క్యూ టీం జట్లతో మాట్లాడి అభినందనలు తెలిపారు.తొలిసారిగా సింగరేణి సంస్థ లో ఏర్పాటు చేసిన మహిళా జట్టు ద్వితీయ స్థానంలో నిలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం జరిగిన అభినందన కార్యక్రమంలో.. డైరెక్టర్ (పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...సింగరేణి ప్రతిష్టను దేశ వ్యాప్తం చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా రెస్క్యూ జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి సింగరేణి రెస్క్యూ జట్లు సాధించిన విజయాలను వివరించారు.54వ ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీలలో సింగరేణి మెన్స్ టీం మొదటి బహుమతిని మరియు ఛాంపియన్షిప్ ను, మహిళా జట్టు ద్వితీయ స్థానాన్ని సాధించిందని,ఇంకా పురుషుల జట్టు రెస్క్యూ రిలే లో థియరీలో,ఫస్ట్ ఎయిడ్ లో రెస్క్యూ అండ్ రికవరీలో ప్రథమ స్థానాన్ని సాధించిందని వివరించారు,సింగరేణి మహిళా జట్టు ఫస్ట్ ఎయిడ్ లో ప్రథమ స్థానాన్ని సాధించడంతోపాటు,వివిధ విభాగాల్లో ఇతర బహుమతుల్ని సాధించిందని అలాగే ఉత్తమ రెస్క్యూవర్ గా సింగరేణికి చెందిన గాయత్రి చల్లా ప్రథమ బహుమతిని సాధించిందని ఉత్తమ కెప్టెన్ గా కృష్ణవేణి బహుమతిని అందుకున్నారని పేర్కొన్నారు.మొత్తం 36జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయని,వీటిలో సింగరేణి జట్టు మొత్తం మీద అత్యధికంగా 20 బహుమతులను సాధించటం చరిత్రలో ఇదే ప్రథమం అని పేర్కొన్నారు.అలాగే బహుమతులు పొందిన అందరినీ ఆయన ప్రత్యేకించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ బి.వెంకన్న,జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ టి.శ్రీనివాస్ రెస్క్యూ జట్టు సభ్యులను అభినందించారు.అలాగే వారికి మెడల్స్ బహుకరించారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్వర్,రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట 22వ వార్డులో ప్రమాదకర స్థితిలో విద్యుత్ స్తంభం

**- ప్రజలు ఆందోళన, వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఈకి వినతి**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డిసెంబర్ 12(నిజం న్యూస్)నర్సంపేట పట్టణంలోని 22వ వార్డు పెద్ద మటన్ షాప్ కాలనీలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా వాలిపోవడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెట్టు కొమ్మలు విద్యుత్ వైర్లపై పడడంతో స్తంభం ఒక్క వైపు ఒరిగి ఉండటంతో ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు తెలిపారు.గాలి వేగం పెరిగినప్పుడు వైర్లు తెగిపోవడం, స్తంభం కూలిపోవడం వంటి ప్రమాదాలు సంభవించే అవకాశం అధికంగా ఉందని వారు వెల్లడించారు. ఈ ప్రాంతంలో చిన్నారులు అధిక సంఖ్యలో ఉ ండటంతో తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారుఈ నేపథ్యంలో 22వ వార్డు ప్రజలు నర్సంపేట ఏఈ గారికి ఫిర్యాదు చేసి, సమస్యను అత్యవసరంగా పరిష్కరించాల్సిందిగా కోరారు. చెట్టు కొమ్మలను తొలగించి, విద్యుత్ స్తంభాన్ని బలపరిచి కాలనీవాసులకు భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# గుడిసె వాసులకు పట్టాలివ్వాలి

**- తహసిల్దార్ కార్యాలయం ముందు ఏం సిపిఐ (యు) ఆందోళన**

**- ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రం అందజేత**




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డిసెంబర్ 12(నిజం న్యూస్)నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డులోని సర్వేనెంబర్ 111 లో ప్రభుత్వ భూమిలో గత ఐదు సంవత్సరాలుగా నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని వారికి ఇప్పటికి పట్టాలు ఇవ్వలేదని తక్షణమే పట్టాలు ఇప్పించి శాశ్వత హక్కులు కల్పించాలని ఎంసిపిఐ (యు) నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట తాసిల్దార్ కార్యాలయం ముందు ఎం సి పి ఐ (యు) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు . అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో డిటి రేణుక గారికి వినతిపత్రం సమర్పించారు . ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగ సుధా ,నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి మాట్లాడుతూ ఐదేళ్లుగా ఇక్కడ పేదలు ఒంటరి మహిళలు అత్యంత దుర్భర పరిస్థితిలో జీవితం గడుపుతున్నారని , పాలకవర్గాలు వీరి సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా వైఫల్యం చెందారని విమర్శించారు .సరైన మౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు .ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి వీరికి పట్టాలిచ్చి పేదలను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో కాలనీవాసులు జన్ను విజయ , మెరుగు జయ , కాకి కోమల , గొడిశాల లక్ష్మి , పిట్టల పద్మ , బెజ్జంకి పుష్ప , సుమ తదితరులు పాల్గొన్నారు .

# సబ్ స్టేషన్ మెయిన్ రోడ్డు,ఓపెన్ డ్రైనేజీ పనుల ప్రారంభం



రామగుండం డిసెంబర్ 12,( నిజం న్యూస్) రామగుండం కార్పొరేషన్ పరిధిలోని,ఒకటోవ డివిజన్ ఇందిరమ్మ కాలనీ సబ్ స్టేషన్ మెయిన్ రోడ్డు ఓపెన్ డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎన్టీపీసీ సి ఎస్ ఆర్ డీజీఎం సుధీర్ కుమార్, ఒకటవ డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ...గత 6 నెల క్రితం ఎన్ టి పి సి,సి ఎస్ ఆర్ నిధులతో 450 మీటర్ల రోడ్డు వేసిన విషయం తెలిసిందే రోడ్డు ప్రక్కన ఓపెన్ డ్రైనేజీ నిర్మాణం చేయాల్సి ఉండగా డ్రైనేజ్ కోసం తవ్వుతుండగా మిషన్ భగీరథ పైప్ లైన్ డ్రైనేజీలో రావడంతో రామగుండం కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీ డ్రైనేజీ పనులను నిలిపివేయాలని ఆదేశాలు ఇవ్వడంతో గత ఆరు నెలల నుండి,డ్రైనేజీ పనులు నిలిపివేయడం జరిగిందని,డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు. గురువారం రోజున తిరిగి డ్రైనేజిని మరో పక్కకు పనులు మొదలు పెట్టారని నూతన డ్రైనేజీ నిర్మాణంకు అడ్డుగా వస్తున్న 11కేవీ విద్యుత్ స్తంభాల దగ్గర ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో..డీజీఎం సుధీర్ కుమార్ ఎన్పీడీసీఎల్ అధికారులకు వివరించడం జరిగిందని,మడిపెల్లి మల్లేష్ తెలిపారు.డ్రైనేజీ నిర్మాణం కోసం కృషి చేస్తున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు,పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ రామగుండం కార్పొరేషన్ ఇంచార్జి కమిషనర్ అరుణశ్రీ కి ఎన్టీపీసీ హెచ్ఆర్ ఏజీఎం,బిజయ్ కుమార్ సిక్దార్ మరియు సి ఎస్ ఆర్ అధికారులకు ఈ పనులకు సహకారం అందిస్తున్న ఎన్పీడీసీఎల్ అధికారులకు,ఒకటవ డివిజన్ ప్రజలందరి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో..సోషల్ మీడియా డివిజన్ ఇంచార్జి గుర్రాల మల్లేష్ యాదవ్,ఎన్పీడీసీఎల్,లైన్ మెన్ పూర్ణ చందర్,హరీష్,తో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# డిడిఎచ్ రెనోవా క్యాన్సర్ సెంటర్ సౌజన్యంతో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి క్యాన్సర్ అవగాహన శిబిరం




రామగుండం డిసెంబర్ 12, (నిజం న్యూస్)కోట్లాది ప్రజలను హరిస్తున్న మహమ్మారి "క్యాన్సర్ వ్యాధి"ప్రబలకుండా.. ఉ ండేందుకు,వచ్చిన వ్యాధిని త్వరగా గుర్తించి స్వస్థత చేకూరేందుకు తేదీ: 15.12.2025 సోమవారం ఉదయం 11 గంటల నుంచి,మధ్యాహ్నం 1 గంట వరకు, "సుప్రభాత్ టౌన్ షిప్ వెంచర్ వన్ కమ్యూనిటీ హాల్ లో" సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ వద్ద కొర్రెములు,పోచారంలో తేదీ: "దుర్గాబాయ్ దేశ్ ముఖ్ రెనోవా హాస్పిటల్"వారి ఆధ్వర్యంలో..ప్రముఖ వైద్య నిపుణులచే "క్యాన్సర్ అవగాహన శిబిరం" నిర్వహిస్తున్నారు. కావున సింగరేణి విశ్రాంత ఉద్యోగ కుటుంబాలు మరియు ఇతర ప్రజలు ఈ శిబిరంలో పాల్గొని,క్యాన్సర్ నివారణ కై అందరూ పాటుపడుతూ,ఆరోగ్యం కాపాడుకోవాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్,డిడిఎచ్ క్యాన్సర్ సెంటర్ సీనియర్ అధికారి జోగు మనోజ్ కుమార్,సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎం.రాజా నర్సు,బంగారి మల్లయ్య,సర్జిత్ సింగ్ తెలిపారు.

# రామగుండం అభివృద్ధి,ప్రజల ఆశయం-ఎమ్మెల్యే లక్ష్యం





రామగుండం డిసెంబర్ 12,( నిజం న్యూస్) రామగుండం ఎమ్మెల్యే సారథ్యంలో..రామగుండం నవనిర్మాణం జరుగుతున్న తరుణంలో,స్థానిక లక్ష్మీనగర్‌లోని రీగల్ షూ మార్ట్ నుండి,మేదరి బస్తీ వరకు నూతన రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయి.ఇందులో భాగంగా.. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచనల మేరకు, కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కోదండరామాలయం చైర్మన్,గట్ల.రమేష్, మాజీ కార్పొరేటర్ ఎం.డి.ముస్తఫా జరుగుతున్న పనులను పర్యవేక్షించారు.సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్,సూపర్వైజర్లు వెంటబెట్టుకొని పనుల నాణ్యతను పరిశీలించి, వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,ప్రజల సౌకర్యం దృష్ట్యా పలు కీలక సూచనలు అందజేశారు.అలాగే రహదారి నాణ్యతతో పాటు,కరెంటు స్తంభాలు మరియు ఇతర నిర్మాణాలకు హాని కలగకుండా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. వారితో పాటు,కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధూళికట్ట సతీష్,నాయకులు పూసాల శ్రీనివాస్,రాపెల్లి కార్తీక్,స్థానిక వ్యాపారులున్నారు.

# రీజోనెన్స్ విద్యాసంస్థ అక్రమ టాలెంట్ టెస్ట్‌పై ఫిర్యాదు - బంజారా జన సమితి ఆందోళన



మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 12 (నిజం న్యూస్) బంజారా జన సమితి రాష్ట్ర కమిటీ రీజోనెన్స్ విద్యాసంస్థ అక్రమంగా నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్‌పై విద్యాశాఖ కార్యదర్శికి ఫిర్యాదు చేసింది. ఈరోజు విద్యాశాఖ జాయింట్ సెక్రెటరీ పుల్లారావు తో చర్చలు జరిపిన అనంతరం, కార్పొరేట్ విద్యా వ్యవస్థ చేస్తున్న దుర్మార్గాలపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల హక్కులను, తల్లిదండ్రుల ఆశలను కాపాడాలని రాష్ట్ర కమిటీ కోరింది.బంజారా జన సమితి రాష్ట్ర అధ్యక్షులు కె. గాంధీ నాయక్ మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచాల్సిన బాధ్యత విద్యాశాఖపై ఉందని, రేపు భవిష్యత్ తరాలు ఉన్నతంగా ఉండాలంటే ఇది అత్యవసరమని అన్నారు. ఈనెల 14న నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్‌ను రద్దు చేసి, రీజోనెన్స్ స్కూల్స్ యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి సూచించారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందినప్పుడే తెలంగాణ దేశంలో మొదటి స్థానంలో ఉంటుందని ఆయన నొక్కి చెప్పారు. ప్రభుత్వం స్పందించకుంటే, తోటి సహచర సంఘాలతో కలిసి "ఐక్య కార్యాచరణ సమితి"గా ఏర్పడి రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పిలుపునిస్తామని బంజారా జన సమితి హెచ్చరించింది.ఈ కార్యక్రమంలో రాజు, రమేష్, రవి నాయక్, తిరుపతి నాయక్, రాజు నాయక్, గణేష్ నాయక్, హుస్సేన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిలను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందాం...



**- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:డిసెంబర్ 12(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...భువనగిరి నియోజకవర్గం పరిధిలోని అన్ని గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిలను అత్యధిక మెజారిటీతో గెలిపించండి, తెలంగాణ ప్రజలకు కెసిఆర్ గులాబీ జెండానే అండగా ఉంటుందని 2014 తరువాతనే మన గ్రామాల రూపురేకలు మారినయ్..తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చిన ఘనత కేసిఆర్ దే..గతంలో మంచినీళ్ల కోసం పడిన కష్టాలు మర్చిపోతామా..ఒక్కొక్కటిగా గత పదేండ్లలో ఎంతో అభివృద్ధి సాధించుకున్నాం.కెసిఆర్ ముందుచూపుతోనే గ్రామాల్లో అభివృద్ధి ఫలాలు..మొదటి నుంచి కెసిఆర్ కు అండదండగా నిలిచింది రైతులు, మహిళలు,పెన్షన్ దారులే...అందుకే కాంగ్రెస్ మాయమాటలతో రైతులతో పాటు పెన్షన్ దారులను దూరం చేసింది.నెరవేర్చలేని హామీలను ఇచ్చి మోసంతో అధికారం చేపట్టింది.రెండేళ్లలో గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ ఐదు పైసల పని కూడా చేయలేదు,పెన్షన్లు పెంచలేదు. ఆడపిల్లల పెండ్లిళ్లకు తులం బంగారం ఊసే లేదు,యువతకు స్కూటీలు, మహిళలకు రూ.2500 సాయం అటకెక్కింది,వడ్లకు బోనస్ పెద్ద బోగస్ అయింది,వాళ్ళిచ్చిన ఇందిరమ్మ ఇండ్లలో కూడా పెద్ద మోసమే,ఆ ఇండ్లు పూర్తి చేయాలంటే కూడా అప్పులు చేయక తప్పదు.కాంగ్రెస్ వాళ్ళని నమ్ముకుంటే రోడ్డున పడడం తప్ప ఒరిగేది ఏమీ లేదు.. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదలైన అభివృద్ధి పనులు ఆపడం తప్ప కొత్తగా వాళ్లు చేసిందేమీ లేదు.కాంగ్రెస్ పాలన అంటే అమావాస్య పీడకలలాగా వచ్చి పోయేదే,మళ్లీ రెండేళ్లలో మనమే అధికారంలోకి వస్తాం,మరో 20 ఏండ్లు తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీయే అధికారంలో ఉంటది..కెసిఆర్ అండతో...గులాబీ నీడలో ప్రశాంత వాతావరణంలో మళ్లీ అభివృద్ధి కొనసాగించుకుందాం..బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలుగా ఏ ఒక్కరికి భయపడే ప్రసక్తే లేదు,ధైర్యంగా నిలబడి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుందాం...ఈ ఎన్నికల్లో మోసపూరిత కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి.ఈ సమావేశంలో పాక్స్ చైర్మన్ నోముల పరమేష్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లమస రమేష్ గౌడ్,మాజీ మండల అధ్యక్షుడు చందుపట్ల రాజేశ్వర్ రావు,మాజీ ఎంపీటీసీ బింగి జంగయ్య,జిల్లా నాయకులు కుతాడి సురేష్,వల్లిపు విజయ్, హరీశ్,మోతే మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భుక్య సునీత రమేష్ నాయక్





**- ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం పోత్నక్ ప్రమోద్ కుమార్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: డిసెంబర్ 12(నిజం చెపుతాం)భువనగిరి మండల పరిధిలోని రెడ్డి నాయక్ తండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ముఖ్య సునీత రమేష్ నాయక్ ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో మీట్ తండా,పాత రెడ్డి నాయక్ తండ,మిషన్ తండా లలో ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇందిరా గాంధీ ప్రధాన మంత్రిగా ఉ న్న సమయంలో గిరిజనులు ఎస్సీలు ఆదివాసులను ఆర్థికంగా బలోపేతం చేయడం కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి గ్రామంలో పేదవాళ్లకు ఇండ్ల నిర్మాణం చేయించడం,ప్రభుత్వపరంగా అనేక రుణాలు ఇప్పించి పేదవాళ్ళను ఆర్థికంగా బలోపేతం చేయడం కొరకు ఇందిరమ్మ చేసిన కృషిని ఈనాటి వారు కూడా గిరిజనులు మరోవద్దని అదే బాటలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయటం కొరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ... రైతులకు రుణమాఫీ ఏకకాలంలో చేయడం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ప్రతి ఇంటికి ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ ఇవ్వడం నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఐదు లక్షల రూపాయలతో ఎన్నో నిర్మాణం చేయించడం ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పది లక్షల రూపాయలతో పేదవాడికి ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం అందించడం 500 వంటింటి గ్యాస్ సిలిండర్ ఇవ్వడం అనేక సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుంది ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రెడ్డి నాయక్ తండ గ్రామంలో నూతనంగా 23 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం,హెచ్.ఎం.డి.ఫండ్ ద్వారా 20 లక్షల రూపాయలతో సిసి రోడ్లు మురికి కాల్వలు నిర్మించడం,ముఖ్యంగా రెడ్డి నాయక్ తండ అనాజిపురం గ్రామ మధ్యలో రావి పహాడ్ వద్ద 16 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మించడం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్య సునీత రమేష్ నాయక్ ఉంగరం గుర్తు పైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జే.ఎం.జే పాఠశాలలో దంత ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన శిబిరం ఏర్పాటు

ఆలేరు డిసెంబర్ 12 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని జే.ఎం.జే ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ సిస్టర్ జయ భార్గవి అధ్యక్షతన దంత ఆరోగ్య అవగాహన కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించబడింది.విద్యార్థుల్లో దంతాల పరిరక్షణ ప్రాముఖ్యతపై చైతన్యం కల్పించేందుకు డెంటల్ డాక్టర్ శిరీష ప్రత్యేకంగా ఈ శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ శిరీష విద్యార్థులతో మాట్లాడుతూ చిన్న వయస్సులోనే పళ్లను ఎలా సంరక్షించుకోవాలి,ఏ కారణాల వల్ల పళ్లు దెబ్బతింటాయి,దంత కృమి ఎలా ఏర్పడుతుంది,ప్రతిరోజూ ఉ దయం రాత్రి తప్పనిసరిగా బ్రష్ చేయడం ఎందుకు అవసరం వంటి అంశాలను వివరించారు.ప్రొజెక్టర్ సాయంతో పళ్లు దెబ్బతిన్నప్పుడు ఎలా కనిపిస్తాయి,వాటి వల్ల కలిగే సమస్యలు,వాటిని నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను స్పష్టంగా చూపించారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ సిస్టర్ జయ భార్గవి మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యకరమైన అలవాట్లు అలవరుచుకోవడం అత్యంత



ముఖ్యమని,ముఖ్యంగా దంత ఆరోగ్యం భవిష్యత్తు శారీరక ఆరోగ్యానికి బలమైన పునాది వంటిదని పేర్కొన్నారు.పాఠశాలలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ అగ్నిస్,సిస్టర్ గీత,సిబ్బంది నసీం బాను,గంగదారి శ్రావణ్ కుమార్,అంకం రాము,భవాని,సుధా రాణి,విద్యార్థులు పాల్గొన్నారు.

# యువకులే గ్రామానికి ఆదర్శం

**- జనగాం గ్రామ ప్రజలు**

సంస్థాన్ నారాయణపురం,జనగాం,డిసెంబర్12,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం జనగాం గ్రామ సర్పంచ్ అభ్యర్థి అమనగంటి తిరుమలేశ ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలందరు పార్టీలకి అతీతంగా ఒక యువకుడిని గెలిపించుకుంటాం అని డబ్బుకుమద్యం,కి తమ ఓటు ఉండదని చాలా సార్లు అందరికి అవకాశం ఇచ్చాము అని,ఊరిలో తిరుమలేశ చేసిన సేవ కార్యక్రమాలు యువకులకు ఆయన ఇచ్చే ప్రోత్సహం చుసిన వారు ఈసారి అమనగంటి తిరుమలేశ ఉంగరం గుర్తుకే ఓటు వేసి గెలిపించుకుంటాం అని ప్రజల కష్టాలు బాధలు తెలిసిన పేద బిడ్డ గెలుపు ఖాయం అని ప్రజలు భావిస్తున్నారు.



# పల్లెర్ల స్థానిక పోరులో తండ మంజుల నర్సింహా గౌడ్ అఖండ విజయం

**- 517 ఓట్ల మెజార్టీతో సర్పంచ్ గా గెలుపు**



ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 12(నిజం చెపుతాం) ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తండ మంజుల నర్సింహా గౌడ్ సీపీఎం బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నోముల వెంకటమ్మ మల్లయ్య గౌడ్ పై తండ మంజుల నర్సింహా గౌడ్ 517 ఓట్ల మెజార్టీతో గెలుపొందరు. ఈ సందర్భంగా తండ మంజుల నర్సింహా గౌడ్ మాట్లాడుతూ నన్ను ఓట్లు వేసి గెలిపించిన పల్లెర్ల ప్రజలను ధన్యవాదములు తెలిపారు గ్రామనికి సేవా చేసే అదృష్టం వచ్చింది నిరంతరం ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో ఇల్లు లేనివారి ప్రతీ పేదవారికి ఇల్లు అందజేస్తా ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం అందుబాటులో తీసుకొస్తా అంగన్వాడీ కేంద్రాలకు సొంత భావనలు నిర్మాణం చేస్తా పల్లెర్ల నుండి వేములకొండ వరకు బిటి రోడ్డు వేయిస్తాను పల్లెర్ల నుండి కూరెళ్ల వరకు బిటి రోడ్డు వేయిస్తా దుర్గమ్మ పండగ మరియు గోపాల స్వామి రాథోత్సవం పండగ ఘనంగా చేయిస్తా రైతులకు మార్కెట్ యార్డు నిర్మిస్తా వృద్ధులకు వికలాంగులకు పింఛన్ ఇపిస్తా లైబ్రరీ ఏర్పాటు చేస్తా సిద్దాపురం లో పలు సమస్యలు పరిష్కరిస్తా మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా అండతో గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తా అన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిని వార్డు సభ్యులు అధిక మెజార్టీతో గెలిపించుకోవాలి

**- కామ్రేడ్ సిపిఐ పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఏం.ఎల్.సీ నేలికంటి సత్యం**

**- సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ**



మోటకొండూరు: డిసెంబర్ 12(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచార సందర్భంగా కామ్రేడ్ సిపిఐ పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి..ఏం.ఎల్.సీ నేలికంటి సత్యం,మోటకొండూరు మండల కేంద్రానికి శుక్రవారం రోజు ఆయన రావడం జరిగింది. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ...స్థానిక ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాల సంబంధించిన సర్పంచ్ అభ్యర్థిలు వార్డు సభ్యులు అధిక మెజార్టీతో గెలిపించుకోవాలి ప్రజల్లో ఉండే ప్రజలకు అవసరమైన గ్రామంలో ఉండి సేవలు అందించే నాయకులు మన బడుగు బలహీన వర్గాల నాయకులు వారిని అధిక మెజార్టీతో...గెలిపించుకోండి ప్రజల సంక్షోభాలు గ్రామ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే వారిని సర్పంచిగా ఎన్నుకోవాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి.ఇమ్రాన్ రేగు సిద్దయ్య,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వంగపల్లి శ్రీనివాస్,ఇంద్ర కాంగ్రెస్ మండల నాయకులు సిరబోయిన మల్లేష్ యాదవ్,సిపిఐ మండల కార్యదర్శి సిపిఐ గాధగాని మాణిక్యం, మోటకొండూరు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూమండ్ల యాదయ్య,సిపిఐ పార్టీ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆలేటి బాలరాజు,బీరకాయల మల్లేష్,గణేష్,జీవికలపల్లి పాండు,గొట్టిపాముల సునీల్,బొట్ల నర్సింలు,అనంతుల జంగారెడ్డి,కొల్లూరు స్వామి,వంగపల్లి మహేందర్,రేగు యాదయ్య,బోలగాని లక్ష్మీనారాయణ,వస్పరి బీరయ్య,బోగారం పాండు,ఎత్తరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సర్పంచ్ గా గుమ్మళ్ల విజయని గెలిపిద్దాం

**- ఊరికి సేవ చేసేవారికే అవకాశం ఇద్దాం**

**- బిఆర్ఎస్వి యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు బంగారు వెంకటేష్..**







సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 12,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బడుగు బలహీన వర్గాల బిడ్డ అయిన గుమ్మళ్ల విజయ కి ఓటు వేసి,గ్రామ అభివృద్ధి కి బాట వేయాలని బి ఆర్ ఎస్ వి యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు బంగారు వెంకటేష్ అన్నారు.గత 10 సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వం లో ఎన్నో అభివృద్ధి పనులు మన గ్రామంలో చేయడం జరిగింది.గ్రామంలో ఉన్న ప్రతీ వార్డులో సి సి రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, స్మశాన వాటిక నిర్మాణం,డంపింగ్ యార్డ్ ఏర్పాటు,రైతు బంధు,రైతు భీమా పల్లె ప్రకృతి వనం,నర్సరీలు, గ్రామ,పంచాయతీ లో ట్రాక్టర్ ఏర్పాటు,గ్రామంలో ఎంతోమంది నిరుపేద ప్రజలకి సీఎం రిలీఫ్ ఫండ్స్ ఇలా చెప్పుకుంటూ పోతే కేసీఆర్ ప్రభుత్వం లో మ్యానిఫెస్టోలో చెప్పని పథకాలు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గ్రామ గ్రామానా అందించడం జరిగింది.ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉ ంటూ,ప్రజల మద్యే ఉండే నాయకుడని సర్పంచ్ గా ఎన్నుకుంటే ప్రజలకు,గ్రామానికి అభివృద్ధి చెందుతుందని అన్నారు.భారత రాష్ట్ర సమితి అంటేనే ఉద్యమ పార్టీ,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ మాకు స్ఫూర్తి,ఆయన పోరాట స్ఫూర్తితో ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి ఒక్క పథకం ప్రజలకి అందించే దిశగా శ్రీమతి గుమ్మాళ్ల విజయ,కృషి చేస్తారని బంగారు వెంకటేష్ కొనియాడారు.

# ఘనంగా కాలభైరవ స్వామి జయంతి వేడుకలు





యాదగిరిగుట్ట,డిసెంబర్12(నిజంచెపుతాం) మండలంలో ని సైదాపురం గ్రామ పరిధిలో గల శ్రీ బోధనంద స్వామి ఆశ్రమంలో కొలువై ఉన్న శ్రీ మహా కాలభైరవ స్వామి జయంతి వేడుకలు శు క్రవారం ఆశ్రమ పీఠాధిపతి శ్రీ బోధనంద గిరి స్వామీజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలభైరవ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదం పంపిణీ చేసి ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. వీరికి ఆశ్రమ ట్రస్టు తరపున బోధనంద గిరి స్వామీజీ ఆశ్రమం తరపున భక్తులకు తగిన వసతి భోజనం ఏర్పాటు చేశారు. కాలభైరవ స్వామి జయంతి ఉత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి శ్రీ బోధ నందగిరి స్వామీజీ మాట్లాడుతూ ఈ పీఠంలో కొలువై ఉన్న శ్రీ మహా కాలభైరవ స్వామి వారు ఎంతో మహిమాన్వితం గల దైవమని అన్నారు. కాలభైరవ స్వామి వారిని నిష్టతో కొలిచిన వారికి అన్ని కోరికలు తీరి విజయం సాధిస్తారని అన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి తరలివచ్చిన పలువురు భక్తులకు వారి సందేహాలు నివృత్తి చేసి వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున తరలివచ్చిన భక్తులతో బోధానందగిరి ఆశ్రమం శ్రీ మహా కాలభైరవ స్వామి వారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

# మునుగోడు మండలం లోని గెలిచిన గ్రామ సర్పంచులు

మునుగోడు డిసెంబర్ 12 నిజం న్యూస్): నల్లగొండ జిల్లా మునుగోడు మండలంలోని 28 గ్రామ పంచాయతీలకు గెలిచిన సర్పంచులు,

1. జక్కల వారి గూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా జక్కలి రేవతి మహేందర్ (కాంగ్రెస్),
2. సింగారం గ్రామ సర్పంచిగా కుంభం అందాలు (కాంగ్రెస్),
3. ఎలగలగూడెం గ్రామ సర్పంచిగా తీర్పారి నాగమణి ఆంజనేయులు (కాంగ్రెస్),
4. జమస్తాన్ పెల్లి గ్రామ సర్పంచ్ గా ఆంధ్రుల నరసమ్మ (కాంగ్రెస్),
5. కచలాపురం గ్రామ సర్పంచ్ గా ఏర్పుల మోహన్ బాబు (కాంగ్రెస్),
6. కాశి వారిగూడెం గ్రామ సర్పంచ్ గా బొల్లం రమేష్ యాదవ్ (కాంగ్రెస్),
7. సోలిపురం గ్రామ సర్పంచ్ గా నగరికంటి మురళి కృష్ణ గౌడ్ (బిఆర్ఎస్),
8. గంగోరి గూడెం గ్రామ సర్పంచిగా గోపగాని పాపయ్య గౌడ్ (కాంగ్రెస్),
9. గుండ్లూరి గూడెం గ్రామ సర్పంచిగా జంగిలి సునీత సాంబయ్య (బిఆర్ఎస్),
10. రావి గూడెం గ్రామ సర్పంచిగా వరికుప్పల భువనేశ్వరి విజయ్ (కాంగ్రెస్),
11. దుబ్బ కాల్వ గ్రామ సర్పంచిగా కొండ శ్రీను( కాంగ్రెస్),
12. కోతులారం గ్రామ సర్పంచ్ గా జాల జంగయ్య యాదవ్ (కాంగ్రెస్),
13. బీరెల్లి గూడెం గ్రామ సర్పంచ్ గా దోటి గోవర్ధన్ (కాంగ్రెస్),
14. చల్మడ గ్రామ సర్పంచ్ గా బండమీది యాదయ్య (సిపిఐ),
15. గూడపూర్ గ్రామ సర్పంచ్ గా నన్నూరి భూపతి రెడ్డి (బిఆర్ఎస్),
16. ఇప్పర్తి గ్రామ సర్పంచ్ గా చీమల రాజు (కాంగ్రెస్),
17. కల్వకుంట్ల గ్రామ సర్పంచ్ గా సింగపంగా లక్ష్మమ్మ ఎల్లయ్య (సిపిఎం),
18. కలవలపల్లి గ్రామ సర్పంచ్ గా పగిడిమర్రి కవిత నరసింహ చారి (కాంగ్రెస్),
19. పలివెల గ్రామపంచాయతీ సర్పంచ్ గా గజ్జల ధనలక్ష్మి బాలరాజ్ గౌడ్ (బిఆర్ఎస్),
20. పులిపలుపుల గ్రామ సర్పంచ్ గా ఖమ్మంపాటి జ్యోతి వెంకటేశ్వర్లు (కాంగ్రెస్),
21. ఊకొండి గ్రామ సర్పంచ్ గా పోలగోని విజయలక్ష్మి సైదులు గౌడ్ (స్వతంత్ర),
22. రత్తిపల్లి గ్రామ సర్పంచ్ గా జిట్టగోని సైదమ్మ సైదులు (స్వతంత్ర),
23. కిష్టాపురం గ్రామ సర్పంచ్ గా మలుగు శ్రీను (కాంగ్రెస్),24. చొల్లెడు గ్రామ సర్పంచ్ గా కదిరి లింగయ్య (కాంగ్రెస్),
25. చీకటి మామిడి గ్రామ సర్పంచిగా జీడిమెట్ల సైదులు (కాంగ్రెస్),
26. కొరటికల్లు గ్రామ సర్పంచ్ గా అద్దంకి రామలింగయ్య (కాంగ్రెస్),
27. మునుగోడు గ్రామ సర్పంచ్ గా పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ (స్వతంత్ర),
28. కొంపల్లి గ్రామ సర్పంచ్ గా జీడిమెట్ల నిర్మల దశరథ వ్యతిరే ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

# చౌల్లేడు సర్పంచ్‌గా కదిరే లింగయ్య ఘన విజయం



మునుగోడు,డిసెంబర్ 12(నిజం న్యూస్) మునుగోడు మండలం చోల్లేడు గ్రామనికి చెందిన సిపిఐ, బిజెపి బలపర్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌గా కదిరే లింగయ్య గురువారం జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి పై 57 ఓట్ల మెజార్టీతో ఘన విజయాన్ని సాధించారు. పోలింగ్ ప్రక్రియ శాంతియుతంగా ముగిసిన తర్వాత వెలువడిన ఫలితాల్లో ప్రత్యర్థపై ఆధిక్యంలో నిలిచి సర్పంచ్ పదవిని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మిత్రపక్షాలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున బాణా సంచా కాల్చి ఆనందోత్సాహలతో, సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ఈ బాధ్యత దక్కిందన్నారు. చౌల్లేడు అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానన్నారు. తాగునీరు,సీసీ రోడ్లు,శానిటేషన్, పేద కుటుంబాల సంక్షేమం, డ్రైనేజీ సమస్యలు, ప్రతీ రంగంలో మెరుగులు తీసుకొస్తానిఅయన హామీ ఇచ్చారు...

# కౌశల్ జిల్లా స్థాయి విజేతలకు బహుమతి ప్రధానం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (అమలాపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... డిసెంబర్ 12..నిజం చెపుతాం న్యూస్... అమలాపురం ఎయిమ్స్ కళాశాల,జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం మీటింగ్ హాల్‌లో కౌశల్ జిల్లా స్థాయి విజేతల బహుమతి ప్రదానోత్సవం ఘనంగా జరిగింది.డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నిర్వహించిన కౌశల్ జిల్లా స్థాయి పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం మరియు ఉత్కృష్ట సేవలందించిన ఉపాధ్యాయుల సత్కార సభ ఏయిమ్స్ కళాశాల సమన్వయంతో, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం మీటింగ్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థుల కౌశలాలను అభివృద్ధి చేసేప్పుడే విద్యా లక్ష్యాలను సమర్థవంతంగా చేరుకోగలమని.,కౌశల్ ఆధారిత పోటీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సమస్య పరిష్కార నైపుణ్యం, సృజనాత్మక ఆలోచనలను పెంపొందిస్తాయని భవిష్యత్తు ప్రయాణంలో ఇవే వారికి బలమైన ఆయుధాలని పేర్కొన్నారు.విజేతలు రాష్ట్రస్థాయిలో కూడా మెరుగైన ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు.కౌశల్ పోటీల్లో క్విజ్, రీల్స్, పోస్టర్ వంటి విభాగాలలో ప్రతిభ కనబరిచిన 8వ, 9వ, 10వ తరగతుల విద్యార్థిని%–%విద్యార్థులకు డి ఈఓ చేతుల మీదుగా బహుమతులు,సర్టిఫికెట్లు, ట్రోఫీలు అందజేశారు.విద్యార్థుల్లో కనిపించిన కొత్త ఆలోచన, చురుకుదనం, ప్రదర్శన నైపుణ్యాలను అధికారులు ఈ సందర్భంగా ప్రశంసించారు.విద్యార్థులను పర్యవేక్షించి పోటీలకు సన్నద్ధం చేసిన ఉత్తమ ఉపాధ్యాయులను ఈ వేడుకలో ప్రత్యేకంగా సత్కరించారు.వారి కృషి జిల్లా విద్యా పురోగతిలో కీలకమని ప్రముఖులు చెప్పారు.కార్యక్రమ నిర్వాహణలో కీలక పాత్ర పోషించిన కౌశల్ బృందంలోఎం.ఎన్. సూర్యనారాయణ (జిల్లా కోఆర్డినేటర్),ఎస్. బాబులు (జాయింట్– కోఆర్డినేటర్),బెహరాసత్యనారాయణమూర్తి (స్టేట్ అవుట్ రిచ్ కోఆర్డినేటర్),శ్రీరామ్ (రాష్ట్ర పరిశీలకుడు),సూర్య నారాయణమూర్తి (గణితవేత్త),జీవీఎస్ సుబ్రహ్మణ్యం (జిల్లా సైన్స్ అధికారి),బి. హనుమంతరావు (జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ)లను అధికారులు ఘనంగా సత్కరించారు

# హత్య కేసులో ముద్దాయి అరెస్ట్.



కాకినాడ, డిసెంబర్ 12 (నిజం ప్రతినిధి): కాకినాడ సినిమా రోడ్ గల ఎస్సార్కె సెంటరులో ఈనెల9న జరిగిన హత్యకేసులో ముద్దాయిని అరెస్ట్ చేయడం జరిగిందని 3వ పట్టణ సిఐ కెవిఎస్ సత్యనారాయణ తెలిపారు. రోడ్ ప్రక్కన చెప్పులు కుట్టుకునే కీర్తి సత్యనారాయణ(45) కాపు అను ఆసామిని మార్కెట్ ఏరియాకు చెందిన ముద్దాయి అత్తిలి రంగ(42) మద్యం సేవించి వచ్చి చెప్పులు కుట్టే చోట ఉండే పదునైన చాకుతో కీర్తి సత్యనారాయణ ఎడమ చాతిపై బలంగా పొడిచి పరారు అయినట్లు తెలిపారు. మృతుడితో సహజీవనం చేస్తున్న మహిళ జిజిహెచ్ కు తీసుకొని వెళ్ళగా అక్కడ చనిపోయినట్లు పిర్యాది ఇచ్చిన పిర్యాదు ప్రకారం హత్య కేసు నమోదు చేయడమైనదన్నారు. సమాచారం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్,కాకినాడ సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ పాటిల్ దేవరాజ్ మనిష్ నేరస్థలంను సందర్శించి దర్యాప్తు అధికారి అయిన కాకినాడ 3 వ పట్టణ లా అండ్ ఆర్డర్ ఇన్స్పెక్టర్ కెవిఎస్ సత్యనారాయణకి పలు సూచనలు చేసి దర్యాప్తు పగడ్బందిగా చేపట్టాలని తెలియచేసి పరారిలో ఉన్న ముద్దాయి అత్తిలి రంగ కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి కాకినాడ సబ్ డివిజన్ ఎఎస్పీ పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్,సిబ్బంది ముద్దాయిని అరెస్ట్ చేశామని తెలిపారు. ముద్దాయి తన నేరమును అంగీకరించాడని అన్నారు.మృతుడు కీర్తి సత్యనారాయణ ముద్దాయిని సంఘటనకు ముందు రోజు మద్యం త్రాగి అసభ్యకరంగా తిట్టగా దానిని మనసులో పెట్టుకుని ముద్దాయి మృతుడుని చంపాలనే ఉద్దేశ్యపూర్వకంగా అతనితో ఘర్షణకు దిగి అక్కడే ఉన్న చెప్పులు కుట్టుకునే చాకుతో పొడిచి చంపినట్లు తెలిపారు. సదరు ముద్దాయి వద్ద నుండి నేరం నకు ఉపయోగించిన చాకు మరియు నేర సమయంలో ముద్దాయి ధరించిన బట్టలును స్వాధీనపర్చుకున్నామన్నారు.ఈ సందర్భంగా హత్య కేసును త్వరితగతిన చేదించి ముద్దాయిని చాకచక్యంగా అరెస్ట్ చేసిన 3 వ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కెవిఎస్.సత్యనారాయణ,3వ పట్టణ ఎస్సై ఎమ్.సాగరబాబు,హెచ్సి సతీష్,పిసి జి. శ్రీనివాస్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# కార్మిక శాఖ మంత్రికి భవన నిర్మాణ కార్మికుల గోడు వినిపించదా..






**- సంక్రాంతి లోపు భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు పునః ప్రారంభించాలి**

**- రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ...**

కాకినాడ,డిసెంబర్ 12 (నిజం ప్రతినిధి):ఏపీ బిల్డింగ్ మరియు కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కాకినాడలో స్థానిక సాంబమూర్తి నగర్ పి .ఆర్ భవన్ లో టి. అన్నవరం అధ్యక్షతన భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ప్రమాదాలు పై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ మరియు కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ, ది కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తాటిపాక మధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ నిర్మాణ రంగంలో పనులు చేస్తున్న కార్మికులకు బ్రతుకు భారమైందని, సొంత ఊర్లో పనులు లేక వలసలు వెళ్లే పరిస్థితి దాపరించిందని గత ప్రభుత్వం కన్నా ఈ ప్రభుత్వం మేలని ఆశించిన ఫలితం లేదని ప్రభుత్వాలు మారినా పాలన మారలేదని ఒకే విధంగా ఉందని ఏ ప్రభుత్వం అధికారంలో వచ్చిన భవన నిర్మాణ కార్మికుల నిధులు దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆయన విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల గోడు కార్మిక శాఖ మంత్రి కి వినిపించదా అని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 110 కోట్లు భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లైమ్ ఉన్నాయని పెండింగ్ క్లైమ్లు తక్షణమే విడుదల చేయాలని అనేకసార్లు వినతి పత్రం అందజేసిన ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన కురిసినట్లు చందంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు, ఈ సదస్సుకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సంక్రాంతి తర్వాత భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాల అమలుపై భవిష్యత్తు కార్యచరణ ఉంటుందని, నిర్మాణ రంగంలో రంగాల సభ్యులను సమీకరించి,కూలి రేట్లు పెంపుదలకు పెంపుదలకు కృషి చేస్తామని, భవన నిర్మాణ కార్మికు లకు ఏ ప్రమాదాలు జరిగినా సాంబమూర్తి నగర్ లో ఉన్న యూనియన్ కార్యాలయానికి తెలియచేయాలని, నిర్మాణ కార్మికులకు అండగా వారి సమస్యలపై ఏపీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే.సత్తిబాబు, అమలాపురం యూనియన్ అధ్యక్షులు బోనం చిన్న, రాజమండ్రి జిల్లా కన్వీనర్ కె.రాంబాబు, పెద్ది రెడ్డి త్రిమూర్తులు, పి. సత్తిబాబు, కురుసా నాగేశ్వరరావు, సాక రామకృష్ణ, గదుల నూకరాజు, సత్తిబాబు, మంగరాజు,అర్జున్ రావు, మాతా కృష్ణ, నమ్మి బాలకృష్ణ,రామకృష్ణ తదితర కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గుళికల అమ్మోనియం సల్ఫేట్తో రైతులకు మేలు




కాకినాడ, డిసెంబర్ 12 (నిజం ప్రతినిధి): రైతులకు ఉపయోగపడేలా మునారా ఆగ్రో టెక్నాలజీస్ వారు అమ్మోనియం సల్ఫేట్ను కొత్తగా గుళికల రూపంలో ఆవిష్కరించడం అభినందనీయమని జిల్లా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు . కె. దుర్గాలక్ష్మి అన్నారు. గురవారం కాకినాడలోని ఓ హోటల్ నందు మండల వ్యవసాయ అధికారి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మునారా ఆగ్రో టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ సీఎస్ఆర్ నాయుడు మాట్లాడుతూ రైతు సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని, అధిగ దిగుబడి, నాణ్యత, తక్కువ వ్యయంతో ఉన్నత ఫలితాలు అందించేందుకు అమ్మోనియా సల్ఫేట్ ఎరువును గుళికల రూపంలో దేశంలో మొట్టమొదటిసారిగా అందుబాటు ధరలో అందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో కూడా మరెన్నో ఆధునిక ఉత్పత్తులను రైతులకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు జోనల్ మేనేజర్ గోవిందరావు, హెచ్ఎర్ హెడ్ చంద్రశేఖర్, లాజిస్టిక్ హెడ్ నరసింహారావు, రీజనల్ మేనేజర్ శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిజిహెచ్ కు కార్డియాలజిస్ట్ నియమకానికి సీఎం హామీ



**- రోగులకు తీరనున్న "హృదయ" కష్టాలు**

**- జిజిహెచ్ సమస్యలు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లిన మంత్రి సుభాష్**

కాకినాడ, డిసెంబర్ 12 (నిజం ప్రతినిధి): రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి హృదయ వైద్యం కోసం వచ్చే రోగులకు మేలు కలగనుంది. ఉభయ గోదావరి జిల్లాల ప్రజల ఆరోగ్య ప్రదాయిని కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో కార్డియాలజిస్ట్ నియామకానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. పది రోజుల్లోనే కార్డియాలజిస్ట్ నియమిస్తామని హామీ ఇచ్చారు. కాకినాడ జిజిహెచ్ లో వైద్యుల కొరత సమస్యపై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. నాలుగు రోజుల క్రితం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మంత్రి కు ఆసుపత్రిలో ఉన్న వైద్యుల కొరతను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ లావణ్య కుమారి మంత్రి సుభాష్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా గుండె ఆరోగ్యానికి సంబంధించి వైద్యులు లేకపోవడంతో హృదయ సంబంధ వ్యాధిగ్రస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుతం గుండె వ్యాధుల ఓపి కూడా జనరల్ మెడిసిన్ వైద్యులే పర్యవేక్షిస్తున్నారని, వైద్యుల కొరతతో పని ఒత్తిడి పెరుగుతుందని, జిజిహెచ్ లో కార్డియాలజిస్ట్ నియమకానికి కృషి చేయాలని మంత్రి సుభాష్ కు విన్నవించిన సంగతి తెలిసిందే. అమరావతిలో సీఎం తో జరిగిన సమావేశం అనంతరం మంత్రి సుభాష్ సీఎం చంద్రబాబుతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో వైద్యుల కొరత విషయమై సీఎం దృష్టికి తీసుకువచ్చారుసమస్య విన్న వెంటనే సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు పది రోజుల్లో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి కార్డియాలజిస్ట్ ను నియమిస్తామని హామీ ఇచ్చారని మంత్రి సుభాష్ వెల్లడించారు. దీంతో కాకినాడ ఆసుపత్రికి వచ్చే హృదయ సంబంధిత వ్యాధిగ్రస్తులకు స్వాంతన కలగనుంది. జి జి హెచ్ ఆసుపత్రి సమస్యలు నేరుగా సీఎం దృష్టికి తీసుకెళ్లడంతో మిగిలిన ఖాళీలు కూడా త్వరలోనే భర్తీ కానున్నాయని మంత్రి సుభాష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# పరీక్షా పే యాప్ ద్వారా ప్రధానితో మాట్లాడే అవకాశం -డివైఈఓ



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. డిసెంబర్ 12..నిజం చెపుతాం న్యూస్..కార్యక్రమ బ్రోచర్ ని మోడరన్ అధినేత జి.వి.రావుతో కలిసి ఆవిష్కరించిన డివైఈఓజిల్లాలో విద్యార్థులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచన..ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు ఆన్లైన్ లో పరీక్షా పే చర్చ యాప్ లో నమోదు చేసుకుని ప్రధాని నరేంద్ర మోదీతో నేరుగా మాట్లాడే అవకాశం పొందవచ్చని డివైఈఓ పి. రామలక్ష్మణమూర్తి తెలిపారు. శుక్రవారం ఆయన మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో కార్యక్రమ జిల్లా కో –ఆర్డినేటర్ కె. శ్రీకృష్ణ సాయి,మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావుతో కలిసి ఈ కార్యక్రమ బ్రోచర్ ఆవిష్కరించారు.అనంతరం డివైఈఓ మాట్లాడుతూ... ఒత్తిడి లేని ఆలోచన విధానం, పరీక్షల పట్ల భయాన్ని తొలగించడం ఈ కార్యక్రమ ధ్యేయం అన్నారు.ఈ కార్యక్రమం కేంద్రమానవ వనరుల శాఖ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం తొమ్మిదవ ఎడిషన్ జరగనుందని పేర్కొన్నారు.అనంతరం కార్యక్రమ జిల్లా కో–ఆర్డినేటర్ శ్రీకృష్ణ సాయి మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో భాగంగా పరీక్షా పే యాప్ ద్వారా విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. 500 అక్షరాలా లోపు ఉండేలా ప్రశ్నకు సంబంధించిన అంశాన్ని వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా పాల్గొనవచ్చు అని తెలిపారు. వీటిలో ఉత్తమ ప్రశ్నలు ఎంపిక చేసి అర్హులను విజేతలుగా ప్రకటిస్తారన్నారు. విజేతలుగా నిలిచిన వారు నేరుగా ప్రధానమంత్రిని కలుసుకునే అవకాశం పొందుతారని పేర్కొన్నారు.ప్రతి విజేతకు ప్రత్యేక కిట్ తో పాటు ప్రశంసా పత్రం అందజేస్తారని పేర్కొన్నారు అలాగే ప్రధానమంత్రి ఆటోగ్రాఫ్, ఫోటోతో కూడిన డిజిటల్ సావనీర్ పొందే అవకాశం ఉందన్నారు.ఈ సదవకాశాన్ని జిల్లాలో విద్యార్థులు అందరూ ఉపయోగించుకుని అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని డివైఈవో రామలక్ష్మణమూర్తి, కార్యక్రమ కోఆర్డినేటర్ శ్రీకృష్ణ సాయి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# తూర్పు తిరుమలేశుని తృతీయ బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

**- ఈనెల 14 నుంచి 23 వరకు దివ్య మహోత్సవాలు**

**- తొమ్మిదిరోజులు,తొమ్మిది వాహనాలపై తొమ్మిది అవతారాల్లో శ్రీవారి దర్శనం**

బిక్కవోలు, డిసెంబర్ 12 (నిజం చెపుతాం న్యూస్, ప్రతినిధి రత్నారెడ్డి)తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురంలో తూర్పు తిరుమలగా ప్రఖ్యాతి చెందిన ఈ పవిత్రక్షేత్రం మరోసారి భక్తి, శ్రద్ధ, వైభవాల తారకమై నిలవబోతోంది. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి తృతీయ బ్రహ్మోత్సవాలు ఈ నెల 14వ తేదీ ఆదివారం నుండి 23వ తేదీ మంగళవారం వరకు భగవద్దివ్యానుభూతులతో సాగబోతున్నాయి.ఆదివారం నాడు నిర్వహించే అంకురార్పణ సేవతో బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్నాయి. తొమ్మిది రోజుల 9 రకాల వాహనాలపై 9 దివ్య అవతారాల్లో ఆలయ మాడవీధుల్లో శ్రీవారు భక్తులకు దర్శనమీయనున్నారు.ప్రతి రోజు వాహనసేవ ప్రత్యేకత భక్తులను ఆధ్యాత్మికోల్లాసంతో నింపనుంది.ఉత్సవాల పదవరోజు మంగళవారం ఉదయం ముత్తైదువులచే నది జల సంగ్రహం,చక్రస్థానం,గోదా కళ్యాణం అనంతరం గ్రామ పురవీధుల్లో రథోత్సవం అత్యంత శోభాయమానంగా జరగనుంది.శ్రీవారు రథంపై విహరించే ఈ క్షణాన్ని దర్శించడం భక్తులకు అదృష్టసిద్ధి.ప్రతి రోజూ తెల్లవారుజామున సుప్రభాత సేవతో ఆలయం మేల్కొంటుంది.అనంతరం విశేష పూజలు,వేదపండితుల ఘన పారాయణాలు, హెూమాలు,భక్తి వాతావరణాన్ని మరింత ప్రాకాశింపజేస్తాయి.చివరి రోజు పూర్ణాహుతి,తెప్పోత్సవసేవ కార్యక్రమం ఆధ్యాత్మికతను పరిపూర్ణం చేయనుంది.భక్తుల సౌకర్యార్థం ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు అల్పాహారం,అన్నప్రసాదం అందుబాటులో ఉంటాయి. దూరదూరాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలను సమగ్రంగా ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపింది. గత రెండు సంవత్సరాలు భక్తుల అధికాదరణతో బ్రహ్మోత్సవాలు అద్భుతంగా జరిగాయని, ఈసారి భక్తుల రాక మరింతగా పెరగనున్నట్లు అంచనా వేసామని ఆలయ కమిటీ చైర్మన్ మల్లిడి గంగారెడ్డి తెలిపారు.భక్తులకు సుగమదర్శనం,పర్యాటకులకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించేలా ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని ఆయన పేర్కొన్నారు.భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి దివ్య అనుగ్రహం, తీర్థప్రసాదాలు,కటాక్షం పొందాలని ఆలయ కమిటీ వినతిపూర్వకంగా కోరింది.



## దళితులు విషయంలో తోడేళ్ళు రాజకీయం చేస్తున్న పవన్ కళ్యాణ్

**- కులవివక్ష జరిగి 10రోజులకు విద్యా అధికారులతో విషయం డైవర్ట్ చేసే ప్రయత్నం**
**- డి హెచ్ పి ఎస్ నాయకులు సాకా, రామకృష్ణ ఫైర్**



పిఠాపురం కాంస్టెన్సీ (నిజం రిపోర్టర్) డిసెంబర్ 12 కాకినాడ జిల్లా పిఠాపురం,, నియోజకవర్గం దళితులతో ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ గిల్లికజ్జాలు ఆడుతున్నారు కులవివక్షత దాడులు చేసేయడం దాన్ని కప్పిబుచ్చుకోడానికి అధికార యంత్రాంగాన్ని దళిత నాయకులను అడ్డుపెట్టుకుని తప్పించుకునే వ్యూ హం పన్నడం చేస్తున్నారని దీనికి నిదర్శనం ఎండపల్లి విద్యా ర్థులు కులవివక్షత మల్లాం గ్రామంలో కులబహిస్కరణ , పిఠాపురంలో దళితులను గంజాయి స్మగ్లర్గా వక్రీకరించడం లాంటివి జరిగాయని మళ్ళీ ఘటనలు తప్పు త్రోవ పెటించడానికి పార్టీ లో ఉన్న దళితులను అధికారులను అడ్డుపెట్టుకుంటున్నారని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకా, రామకృష్ణ గురువారం మీడియా ద్వారా మండిపడ్డారు,, పవర్ లేని పనికి మాలిన పదవులు ఇచ్చి దళితులు మీదకు దళితులను ఉసుగొలుపుతున్న పవన్ కళ్యాణ్ వారి చెప్పుచేతల్లో నడుచుకుంటూ జాతి పరువు జాతిని తాకట్టు పెట్టే మహాసేన రాజేష్, దానం లాజరుబాబు లాంటివారు టిడిపి కి ,జనసేన పంచలోఉంటు జాతికినయవంచకులుగా మారారని కులవివక్ష జరగలేదని చెప్పడం చాలా బాధకరమని అంబేద్కర్ ఫోటో పెట్టుకుని ఎదిగి జాతిని అందంపేట్టుకు చేసే జాతి ద్రోహానికి దళితులతగిబుద్ధిచెప్పే రోజు దగ్గరలోనే ఉందని మండిపడ్డారు ఎమ్ ఈ వో మాటలు వాపాస్ తీసుకోకపోతే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు

## నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షలకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు

**- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్**
**- పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 12 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లాలో డిసెంబర్ 13, 2025 (శనివారం) రోజున జరగనున్న జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష %-%2026 కోసం వనపర్తి జిల్లాలో 5 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1340 మంది విద్యార్థులు హాజరుకానున్నారని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్. అన్నారు.ఈ పరీక్షలు ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్షలు నిర్వహి స్తారని ప్రశాంతంగా జరిగేలా సంబంధిత పోలీసుఅధికారులకు భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలు అత్యంత ప్రతిష్టాత్మకమైనవి. జిల్లాలో పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసుశాఖ సమగ్ర భద్రత ఏర్పాట్లు చేసింది. ప్రతి పరీక్షా కేంద్రంలో పోలీసు బందోబస్తు సిబ్బంది విధుల్లో ఉంటారు. సర్కిల్ ఇన్స్పెక్టర్లు స్వయంగా పర్యవేక్షిస్తారు. ప్రజలు పోలీసులకు సహకరించాలి, విద్యార్థులు భయపడకుండా ధైర్యంగా పరీక్ష రాయాలని ఎస్పీ అన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద 13-12-2025 ఉదయం 08:00 నుండి సాయంత్రం 04:00 వరకు 163 బి ఎన్ ఎస్ ఎస్.( సెక్షన్ 144) సెక్షన్ అమల్లో ఉంటుంది పరీక్ష కేంద్రాలకు 500 మీటర్లు పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రజలు గుమిగూడ వద్దని ఆమె సూచించారు.

## అంగన్వాడీల వేతనాలు పెంచాలి





**- యాప్ల పనిభారం తగ్గించాలని డిమాండ్**
**- మినీలకు మెయిన్ అంగన్వాడీల వేతనాలు చెల్లించాలి**

కాకినాడ, డిసెంబర్ 12 (నిజం ప్రతినిధి):ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాకినాడ కలెక్టరేట్ వద్ద అంగన్వాడీ టీచర్లు ఆయాలు ధర్నా నిర్వహించి అనంతరం జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి, సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దడాల పద్మ, ఏరుబండి చంద్రావతిలు మాట్లాడుతూ గత ఆరేళ్ళ నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని, తక్షణం ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేలు అంగన్వాడీలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లగా మారుస్తూ ఆదేశాలు మాత్రమే ఇచ్చారని, మెయిన్ సెంటర్ అంగన్వాడీ వేతనాలు తక్షణం మినీలకు చెల్లించాలన్నారు. యాప్ల పేరుతో పని భారాన్ని తగ్గించాలని అన్ని యాప్లు కలిపి ఒకే యాప్ గా మార్చాలని, అంగన్వాడీ సెంటర్లను పాఠశాలల్లో విలీనాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజనం అనంతరం అంగన్వాడీ బడి పిల్లలకు స్నాక్స్ ఇవ్వడం మానేశారని, తక్షణం పునరుద్ధరించి పిల్లలకు మెరుగైన పౌష్టిక ఆహారాన్ని అందించేందుకు అంగన్వాడి బడ్జెట్ను పెంచాలని కోరారు. ఎన్నికల ముందు కూటమి పెద్దలు చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్లు అనేక హామీలు, సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడం తప్పితే, అధికారంలోకివచ్చి 15 నెలలు గడుస్తున్నా అంగన్వాడీల సమస్యలు పట్టించుకోవటం లేదని విమర్శించారు. 42 రోజుల సమ్మె ఏకలిగిన చేసిన అనుభవం అంగన్వాడీలకు ఉందని గుర్తుచేశారు. దశల వారి పోరాటాలకు అంగన్వాడీ ఆయాలు, టీచర్లు, మినీలు, సిద్దపడి వేతనాలు పెంచుకునేందుకు పోరుబాటకు సిద్ధపడలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, సిఐటియు వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, మలకా రమణ అంగన్వాడీలను ఉద్దేశించి మాట్లాడారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్ %ఇ% హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు విజయ, రాజేశ్వరి, ఎస్తేరు రాణి, టివిఎల్ పద్మ, పి వీరవేణి, పి వీరమణి, తులసి దేవి, జి బుల్లెమ్మ, అల్లాడి లక్ష్మీ, కె సునీత, పి సుజాత, టి నాగమణి, ఏ మంగాదేవి, జిల్లా కోశాధికారి ఆర్ రామలక్ష్మీ, ధనలక్ష్మి, సిహెచ్ రత్నం, రాణి, విజయశాంతి, జ్యోతి, రమణమ్మ, చామంతి తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లు,పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా

**- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపీఎస్**
**- విజయోత్సవ ర్యాలీలు ఊరేగింపులకు అనుమతి లేదు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 12 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న వనపర్తి, కొత్తకోట, ఆత్మకూరు, మదనపూర్, అమరచింత మండలాల్లో ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం 5 గంటలకు అధికారికంగా ముగిసింది. ఆ సమయం తర్వాత ఎవరూ ప్రచారం చేయరాదని, డబ్బు, మద్యం బహుమతుల ద్వారా ఓటర్లను ప్రలోభపెట్టకూడదని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్. ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఎన్నికల నియమావళి పట్ల ఓటు హక్కు పట్ల ఎన్నికల ప్రాముఖ్యత పట్ల పోలీసు శాఖ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాము, ఓటర్లు, అభ్యర్థులు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని కోరారు. ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేవారు వరుస క్రమంలో నిల్చుని వారి ఓటును ఉపయోగించుకోవాలని, వృద్ధులకు వికలాంగులకు ఓటు హక్కు ముందుగా వినియోగించుకునే అవకాశం కల్పించాలని. పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులుగా చెరవద్దు 100 మీటర్ల పరిధిలో ఓటు వేయమని అభ్యర్థించవద్దు, 200 మీటర్ల పరిధి టెంట్లు ఏర్పాటు చేయొద్దు, కరపత్రాలు పంచడం, గుర్తులు చూపడం లాంటివి చేయొద్దు, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను ఇబ్బందులు పెట్టడం ప్రలోభాలు గురి చేయడం లాంటివి చేయవద్దు. అపోహాలు సృష్టించకుండా, తప్పుడు సమాచారం ప్రచారం చేయకుండా ఉండాలి, సోషల్ మీడియాపై జిల్లా పోలీసుశాఖ నిశిత పరిశీలన ఉన్నది, ఎవరైనా ఎన్నికల విధానానికి అటంకం కలిగించేలా ప్రవర్తించిన తప్పుడు సమాచారం ప్రచారం చేసిన అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎన్నికల సమయంలో కేసులు నమోదైతే భవిష్యత్తులో ఎన్నికల వచ్చే ప్రతిసారి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. యువత ఆదర్శంగా ఉండాలని సీపా కోరారు. విజయోత్సవ ర్యాలీలకు బాణాసంచాకు, డీజే లకు అనుమతి లేదు అన్నారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు.

## 10 మంది మావోయిస్టులు లొంగుబాటు

చర్ల, డిసెంబర్ 12(నిజం చెపుతాం): ఛత్తీస్గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట శుక్రవారం 10 మంది మావోయిస్టులు లొంగిపోయారు.వీరిలో ఆరుగురు మహిళలుండగా వీరందరిపై 33 లక్షల రివార్డు ఉంది...ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఛత్తీస్గఢ్ ప్రభుత్వం అమలు చేస్తున్న పూనా మార్గె పథకం మంచి ఫలితాలు ఇస్తున్నదన్నారు.ఈ ఏడాది ఒక్క సుకుమా జిల్లాలో 263మంది మావోయిస్టులు లొంగిపోయారని నేడు లొంగిపోయిన మావోయిస్టులు పీ.ఎల్.జీఏ మొదటి బెటాలియన్ సభ్యులున్నారు.వీరంత కూడా 20 నుండి 30 ఏళ్ల మధ్య వారని ఒక ఏకే 47 తుపాకీతో సహ ఇతర తుపాకులు అప్పగించారని తెలిపారు.వీరికి ప్రభుత్వ సాయం కింద నగదు పునరావాసం కల్పిస్తామని తెలిపారు..దేవ్ జీ, పాపారావు,బర్సే దేవాలు కూడా లొంగిపోవాలని ఎస్పీ కోరారు

## పుతిన్ కోసం 40 నిమిషాల వెయిటింగ్...

అంతర్జాతీయ వేదికపై పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్కు ఊహించని పరిణామం ఎదురైంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్తో ముందుగా నిర్ణయించిన ద్వైపాక్షిక సమావేశం ఆలస్యం కావడంతో, ఆయన ఏకంగా పుతిన్-ఎర్డోగాన్ మధ్య జరుగుతున్న అత్యంత కీలకమైన, రహస్య సమావేశంలోకి వెళ్లారు. ఈ చర్య తీవ్ర విమర్శలకు దారితీయడమే కాకుండా, దౌత్యపరంగా పాకిస్తాన్ను ఇబ్బందుల్లోకి నెట్టింది. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## ఐదు గంటల తర్వాత ఎటువంటి ప్రచారం నిర్వహించడానికి అనుమతి లేదు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 12 (నిజం చెపుతాం)రెండో విడత ఎన్నికలు జరిగే వనపర్తి, కొత్తకోట, మదనాపూర్, ఆత్మకూరు, అమరచింత ఐదు మండలాల పరిధిలో నేటి సాయంత్రం 5:00 గంటల (17:00 గంటల) వరకు మాత్రమే అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముగించాలని స్పష్టం చేశారు. ఆ తర్వాత ఎటువంటి బహిరంగ ప్రచారానికి అనుమతి ఉండదని తెలిపారు.సజావుగా ఎన్నికల నిర్వహణ కోసం ఈ ఐదు మండలాల్లో నిషేధాజ్ఞలు శుక్రవారం సాయంత్రం 5 గంటల నుండి అమలులోకి వస్తాయని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ఎవరైనా ఇతర ప్రాంతవాసులు ఉంటే వెళ్లిపోవాలని సూచించారు. శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 14వ తేదీన పోలింగ్, ఓట్ల లెక్కింపు ముగిసే వరకు ఈ ప్రాంతాలలో అన్ని మద్యం దుకాణాలను మూసివేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం, అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు మరియు ఫలితాల వెల్లడి జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆరోగ్య పథకాలపై అవగాహన కలిగి ఉండాలి






**-శ్రీమతి వి.రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 12 (నిజం చెపుతాం)శుక్రవారం యూనివర్సల్ హెల్త్ కవరేజ్ దినోత్సవ%శీ% సందర్భంగా జిల్లా న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా నర్సింగాయపల్లి లోని మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్లో ఆరోగ్య పథకాల మరియు ఆరోగ్య సూత్రాల పైన అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య పథకాల పైన అవగాహన కలిగి ఉండి వాటిని వినియోగించుకొని ఉచిత మరియు నాణ్యమైన వైద్య సేవలు పొందవచ్చు అని తెలిపినారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ జావిద్ మరియు డాక్టర్ మంజులతా శ్రీ ప్రజలకి పలు వైద్య సేవల గురించి మరియు ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన, మాతా శిశు సంరక్షణ మరియు ప్రధాన మంత్రి స్వస్థ సురక్ష యోజన గురించి అవగాహన కల్పించారు. మరియు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ హెల్ప్ డెస్క్ ఆసుపత్రి సుపరింటెండెంట్ సహకారంతో ఏర్పాటు చేసి, ప్రజలకి పలు వైద్య పథకాల పైన అవగాహన మరియు రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య మరియు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు, పారా లీగల్ వాలంటీర్లు అనిల్, ప్రతాప్ రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



**- మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుంది**
**- రెండవ విడత ఎన్నికల ప్రచారంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 12 (నిజం చెపుతాం)రెండవ విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వనపర్తి మండలంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అప్పాయిపల్లి, కీర్యతండా, కాశీంనగర్, కాశీంనగర్ తాండ, చిట్యాల పెద్దగూడెం, దత్తాయిపల్లి, చందాపూర, మెంటేపల్లి, కడుకుంట్ల, కిష్టగిరి, కిష్టగిరి తాండ, పెద్దగూడెం తాండ,నాచ హళ్లి తో పాటు పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారుఈ సందర్భంగా గ్రామానికి ప్రచారికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు.డోలు దప్పులతో నృత్యాలు చేస్తూ సుడుటన తిలకం దిద్ది మంగళహారతి ఇస్తూ మహిళలు సైతం ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో మరో పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని ప్రస్తుతం మూడేళ్లు తాను ఎమ్మెల్యేగా, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా, మల్లు రవి గారు ఎంపీగా ఉంటారని గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులనే అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే సూచించారు.పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో గ్రామాలలో ఒక్క ఇల్లు ఇవ్వలేదని ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కేవలం అభివృద్ధి పనుల మాటున అందిన కాడికి దోచుకున్నారే తప్ప గ్రామాలను పట్టించుకోలేదని ఎమ్మెల్యే విమర్శించారు.నేడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,మహిళలకు వడ్డీ లేని రుణాలుమహిళలకు ఆర్టీసీలు ఉచిత ప్రయాణం మహిళా సమైక్యలకు ఆర్టీసీ బస్సులు కొనుగోలు,మన ఇంటికి ఉపయోగించే ఉచిత విద్యుత్తు,రైతు భరోసా.రైతు రుణమాఫీ, హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపు,రైతులకు రాయితీపై విత్తనాలు యాంత్రిక పనిముట్లు లాంటి అనేక పథకాలు చేపట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రస్తుతం కొనసాగుతున్న సర్పంచ్ ఎన్నికలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాలలో పూర్తిస్థాయి అభివృద్ధి కొనసాగుతుందని మీరు గెలిచి వస్తే నేను అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే అభ్యర్థులకు సూచించారు.విద్యాపరంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు,వైద్యపరంగా నూతన ఆసుపత్రి నిర్మాణం.అంతర్గత రోడ్ల నిర్మాణం,విద్యుత్ సమస్యల పరిష్కారం,తాగునీటి సమస్యల పరిష్కారం,గ్రామాలలో మౌలిక వసతుల కల్పన లాంటి అనేక పనులు చేపడుతున్నామన్నారు.గతంలో నుంచి కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఇతరులను నమ్మి మోసపోకూడదని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి మాజీ గొల్ల వెంకటయ్య ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# ఇదేనా మహిళా సాధికారత అంటే..?

**- కూటమి ప్రభుత్వంలో అధికారులు పని చేసే విధానం**

**- చంద్రన్న రాజ్యంలో టీడీపీ మహిళా కార్యకర్త దిన పరిస్థితి.**

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 12 (నిజం చెప్పుతాం): కూటమి ప్రభుత్వంలో మహిళలకు సంరక్షణ లేకుండా పోయిందా..? ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లో అధికారులు పనిచేసే విధానం ఇదేనా అని మహిళలు ప్రశ్నిస్తున్నారు. వివరాల్లోనికి వెళితే విజయవాడ కొత్తపేటకు చెందిన కొఠారి శ్యామలా దేవి (తెలుగు దేశం పార్టీ మహిళా కార్యకర్త), 09.04.2024 న తన ఇంట్లో జరిగిన దొంగతనం గురించి విజయవాడ 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వటానికి వెళ్ళగా, తన ఫిర్యాదును స్వీకరించక పోగా తనను కుక్కను తిప్పినట్లు ఏపీ పోలీసులు తిప్పడం జరిగినది. ఇంకా తిరిగి తిరిగి చేసేది యేమి లేక, 09.04.2025 నుండి 31.12.2025 వరకు తాను ఎదుర్కొన్న యధార్ధ సంఘటనలు, అవమానాలను, అన్నీ అధారాలతో జాతీయ మహిళా కమిషన్ (ఎన్సీడబ్ల్యూ) దృష్టి లో పెట్టడం జరిగింది. తన ఫిర్యాదు ను పరిశీలించి (ఎన్‌సిడబ్ల్యు) వారు 16.01.2025 న ఫైలు సంఖ్య : 8/809/2025/ఎన్‌సిడబ్ల్యు/ఎం(ఎమం)/జీఎస్ ఏపీ పోలీస్ డిపార్ట్‌మెంట్ ద్వారా మహిళల నమ్రతపై అత్యాచారం / పోలీస్ అపాతీ మరియు స్త్రీని అసభ్యంగా చిత్రీకరించే చట్టం 1988, ల క్రింద కేసు రిజిస్టర్ చేయడం జరిగినది.తదుపరి ఎన్‌సిడబ్ల్యు వారు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ 23.01.2025 న ఢిల్లీ ఎన్‌సిడబ్ల్యు ఆఫీసు కు స్వయముగా వచ్చి వినికిడి కు హాజరు అవ్వమని నోటీసులు జారి చేసినారు.ఏపీ పోలీస్ డిపార్ట్‌మెంట్ ప్రాతినిధ్యం వహిస్తూ వెస్ట్ జోన్ ఏసీపీ దుర్గారావు కు పంపించడం జరిగింది. దీంతో ఆంధ్రప్రదేశ్ పోలీస్ లు దిగి వచ్చి శ్యామలా దేవి కొఠారి (తెలుగు దేశం పార్టీ మహిళా కార్యకర్త) కు 26.01.2025 న ఫిర్ నెం. 35/2025., 498ఎ ., 323ఎ .,380 ఆర్ / డబ్ల్యూ 34 ఐ.పి.సి సెక్షన్ కింద ఫిర్యాదు ను రిజిస్టర్ చేసినారు ఆంధ్రప్రదేశ్ పోలీస్ డిపార్ట్‌మెంట్ మహిళా బాధ్యురాలికి న్యాయం చేయకపోగా, ఇటు న్యాయ వ్యవస్థను, ఎన్ సి డబ్ల్యు ప్రొసీడింగ్స్ ను తప్పు ద్రోవ పట్టించాలనే దుర్బుద్ధి తో, మోసపూరితమైన పారిన్షియల్ , అసంపూర్ణ సమాచారం ను ఎన్ సి డబ్ల్యు కు పంపడం జరిగింది. మరలా ఎన్ సి డబ్ల్యు వారు 02 డిసెంబర్ 2025 న కమీషనర్ ఆఫ్ పోలీస్ ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ యొక్క మహిళా బాధితురాలు పై నిర్లక్ష ధోరాని కి సంజాయిషీ కోరుతూ రిమైండర్ నోటీసు జారి చేసినారు

**శ్యామల దేవి**



తన ఇంట్లో దొంగతనం జరిగిందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడానికి పోతే ఫిర్యాదును స్వీకరించలేదు అదేమని అడిగితే నన్ను పోలీస్ స్టేషన్ చుట్టూ చాలా సార్లు తిప్పించారు. దీంతో విసుకు చెంది నేను జాతీయ మహిళా కమిషన్ ను ఆశ్రయించాను.

# ఆ రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ గడువు పొడిగించిన ఎన్నికల సంఘం




**- తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల్లో గడువు పొడిగింపు**

**- అండమాన్ నికోబర్ కేంద్రపాలిత ప్రాంతంలోనూ పొడిగింపు**

**- గడువు పొడిగించాలని కోరిన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం**

కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) గురువారం ఐదు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) గడువును వారం రోజుల పాటు పొడిగించింది. ఈ పొడిగింపు తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర ప్రదేశ్, అండమాన్ అండ్ నికోబార్ దీవులకు వర్తిస్తుంది.సవరించిన షెడ్యూల్ ప్రకారం తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలలో ఎస్ఐఆర్ గడువు డిసెంబర్ 14 (ఆదివారం)తో ముగియాల్సి ఉండగా, దీనిని డిసెంబర్ 19 (శుక్రవారం) వరకు పొడిగించారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అండమాన్ అండ్ నికోబర్‌లలో డిసెంబర్ 18 నుంచి డిసెంబర్ 23 వరకు, ఉత్తర ప్రదేశ్‌లో డిసెంబర్ 26 నుంచి డిసెంబర్ 31 వరకు గడువును పొడిగించారు.ఎస్ఐఆర్ ప్రక్రియను వ్యవస్థీకృత పద్ధతిలో పూర్తి చేయడానికి, కచ్చితమైన, నవీకరించబడిన ఓటర్ల జాబితాను నిర్ధారించడానికి మరో రెండు వారాల సమయం ఇవ్వాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నవదీప్ రిన్వా వెల్లడించారు. మరణించిన, బదిలీ చేయబడిన, గైర్హాజరైన ఓటర్లకు సంబంధించిన వివరాలను ధృవీకరించడానికి వీలుగా గడువును పొడిగించినట్లు ఆయన తెలిపారు.

# సూర్య, గిల్ పైనే ఫోకస్



సౌతాఫ్రికాతో ఐదు టీ ట్వంటీల సిరీస్‌లో భాగంగా రెండో మ్యాచ్ గురువారం న్యూ ఛండీఘడ్‌లోని ముల్లాన్‌పూర్ వేదికగా జరగనుంది. తొలి టీ20లో పూర్తి ఆధిపత్యం కనబరిచిన టీమిండియా 1 ఆధిక్యంలో నిలిచింది. బ్యాటింగ్‌లో హార్ధిక్ పాండ్యా మెరుపులతో అదరగొడితే, బౌలింగ్‌లో అందరూ కలిసికట్టుగా రాణించారు.దీంతో 101 పరుగుల తేడాతో ఘనవిజయాన్ని అందుకున్న భారత్ ఇప్పుడు రెండో మ్యాచ్ లోనూ అదే జోరు కొనసాగించాలని భావిస్తోంది. భారత తుది జట్టులో మార్పులు జరిగే అవకాశాలు లేవు. ఎందుకంటే తొలి టీ ట్వంటీలో కాంబినేషన్ బాగానే కుదిరింది. అయితే అంచనాలు పెట్టుకున్న కీలక బ్యాటర్లు మాత్రం నిరాశపరిచారు. ఓపెనర్లలో శుభమన్ గిల్ పేలవ ఫామ్ మాత్రం ఆందోళన కలిగిస్తోంది.సంజూ శాంసన్‌ను బెంచ్‌కు పరిమితం చేసి గిల్‌ను ఆడిస్తుండగా.. అతను మంచి ఆరంభాలనివ్వడంలో విఫలమవుతున్నాడు. వన్డేల్లో, టెస్టుల్లో అదరగొడుతున్న గిల్ షార్ట్ ఫార్మాట్‌లో మాత్రం నిరాశపరుస్తున్నాడు. దీంతో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న గిల్ ఖచ్చితంగా ఈ సిరీస్‌లో గాడిన పడాల్సిందే. అలాగే అభిషేక్ శర్మ భారీ ఇన్నింగ్స్ ఆడాల్సిన టైమొచ్చింది. ఇదిలా ఉంటే మూడో స్థానంలో వస్తున్న కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ టీ20ల్లో ఫామ్ కోల్పోయాడు.కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించిన తర్వాత చెప్పకోదగిన ఇన్నింగ్స్ ఒక్కటీ ఆడలేదు. దీంతో ఈ మ్యాచ్‌లో గిల్‌తో పాటు సూర్యకుమార్ ఫామ్‌పైనే అందరి చూపు ఉంది. గత 15 ఇన్నింగ్స్‌లలో ఒక్క హాఫ్ సెంచరీ కూడా లేదు. టీ20 ప్రపంచకప్‌కు ముందు ఇంకా 9 మ్యాచ్‌లే మిగిలి ఉండడంతో సూర్య ఈ సిరీస్‌లో తన బ్యాట్‌కు పనిచెప్పాల్సిందే. అలాగే తిలక్ వర్మ, అక్షర్ పటేల్, శివమ్ దూబే కూడా ధాటిగా ఆడితే తిరుగుండదు.తొలి టీ20లో చెలరేగి హాఫ్ సెంచరీ చేసిన హార్ధిక్ పాండ్యా బౌలింగ్‌లోనూ రాణించాడు. అతనితో పాటు ఫినిషర్ రోల్‌లో జితేశ్ శర్మ మెరుపులు మెరిపిస్తే భారీ స్కోరు ఖాయం. అటు బౌలింగ్‌లో బుమ్రా, అర్షదీప్‌సింగ్ అదరగొడుతున్నారు. స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ కూడా ఫామ్ కొనసాగిస్తుండగా... తుది జట్టులో మార్పులు లేనట్టే. దీంతో హర్షిత్ రాణా, సంజూ శాంసన్, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్‌లకు నిరాశే మిగలనుంది.మరోవైపు తొలి టీ20లో ఘోరపరాజయం పాలైన సౌతాఫ్రికా సిరీస్ సమం చేయాలనే పట్టుదలతో ఉంది. ఆ ఓటమి నుంచి తేరుకుని భారత్‌ను దెబ్బకు దెబ్బ కొట్టడం అంత సులభం కాదు. సమిష్టిగా రాణిస్తేనే భారత్ జోరును అడ్డుకోగలమని సౌతాఫ్రికా కెప్టెన్ మార్క్రమ్ చెబుతున్నాడు. సౌతాఫ్రికా తుది జట్టులో ఆల్‌రౌండర్ కార్బిన్ బోష్‌కు పిలుపు రావొచ్చు.

# 'ఇండిగో'తో ప్రయాణికుల ఇక్కట్లు

గత కొద్ది రోజులుగా ఇండిగో విమానయాన సంస్థ తన సర్వీసులు రద్దు చేయడంతో ప్రయాణికులు పడిన అగచాట్లు చూస్తున్నాం. తాజాగా ప్రభుత్వ సంస్థ అయిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) కొంత వెనకడుగు (నాటకీయంగా) వేసినట్లు వార్తలు వస్తున్నాయి. అసలు ఇలా ఎందుకు జరిగింది? వివరాలు తెలుసుకుందాం!

అంతర్జాతీయంగా విమాన పైలట్లు, సిబ్బంది పని గంటలు, విరామం తదితర నిబంధనలకు భిన్నంగా భారతదేశంలో అమలు జరుగుతున్నాయి. విమాన పైలట్లపై ఒత్తిడి తగ్గించడం ద్వారా భద్రతను మెరుగుదల చేయాలని విమాన పైలట్ల అసోసియేషన్లు గత కొన్ని సంవత్సరాలుగా డిజిసిఎ తోను విమానయాన సంస్థలతోనూ విజ్ఞప్తులు, రాయబారాలు నడిపాయి. చివరకు డిజిసిఎ విమాన పైలట్ల పని గంటల తగ్గింపు తదితర అంశాలపై ఒక ముసాయిదా విధానాన్ని రూపొందించింది. దాన్ని విమానయాన సంస్థలన్నింటికీ పంపి తన వెబ్‌సైట్‌లో కూడా వివరాలు అప్‌లోడ్ చేసింది. చివరిగా 2024 మే నెలలో తుది నియమ, నిబంధనలను ఖరారు చేసి విడుదల చేసింది. 2025 డిసెంబర్ నుండి వాటిని అమలు చేయాలని అన్ని విమానయాన సంస్థలను ఆదేశించింది. అయితే ఇండిగో విమానయాన సంస్థ డిజిసిఎ ఆదేశాలను నిర్లక్ష్యంగా, అహంభావ ధోరణితో పక్కన పెట్టింది. కొత్త నిబంధనల ప్రకారం వేలాది సిబ్బంది నియామకం జరగాలి. అప్పటికి ఇండిగోలో పైలట్ల కొరత ఉన్నది. దేశంలో పైలట్లకు కొరత లేదు. పెద్ద సంఖ్యలో పైలట్లు నిరుద్యోగులుగా ఉన్నారు. పైలట్ల సిబ్బంది విషయాలు పట్ల, విమాన నిర్వహణ పట్ల పైలట్ల అసోసియేషన్‌తో గాని రోస్టరింగ్ స్టాఫ్‌తో కానీ ఇండిగో యాజమాన్యం కనీసం సంప్రదించలేదు.ఇండిగో సంస్థ 420 విమానాలతో భారతదేశంలో అతిపెద్ద విమానయాన సంస్థగా, ప్రపంచంలో ఎనిమిదవ పెద్ద సంస్థగా ఎదిగింది. విమానయాన రంగంలో 20 బిలియన్ డాలర్ల వాటా కలిగి ఉంది. కింగ్ ఫిషర్, జెట్ ఎయిర్ వేస్, గో ఎయిర్ లాంటి సంస్థలు దివాలా తీయడం, స్పైస్ జెట్ విమానాల సంఖ్య100 నుంచి 20కి పడిపోవటం వంటివన్నీ ఇండిగో తన ఆధిపత్యాన్ని పెంచుకోవడానికి దోహద పడ్డాయి. వీటన్నిటి ఫలితంగా కొన్ని సంవత్సరాలుగా ఇండిగో యాజమాన్యం చాలా నిర్లక్ష్యంగా, అహంభావ పూరితంగా వ్యవహరిస్తున్నది. భారీ విమాన ప్రమాదాలు జరగకపోయినప్పటికీ ఈపాటికే పలు ఫిర్యాదులు ఉన్నాయి.డిజిసిఎ ఆదేశాలు అమలు చేయడానికి భారీ సంఖ్యలో విమాన పైలట్ల కొత్త నియామకాలు జరగాలి. అందుకు చాలా సమయం పడుతుంది. నియామకాలు జరిగిన తర్వాత వారందరికీ కనీసం మూడు నెలలపాటు డిజిసిఎ నిబంధనల అమలుకు అవసరమైన శిక్షణనివ్వాల్సి ఉంటుంది. అలాగే విమాన పైలట్లు, ఇతర సిబ్బంది పని గంటలకు సంబంధించి మార్పులు సాఫ్ట్‌వేర్‌లో చేయాలి. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ప్రపంచస్థాయి కొన్ని సంస్థలు మాత్రమే ఈ షెడ్యూలింగ్ చేయగలుగుతాయి. వాటికి విమానయాన సంస్థలు తమ విమానాల సంఖ్య, ఒక్కో విమానం రోజుకు ఎన్ని షెడ్యూళ్లు తిరుగుతుంది? పైలట్లు, ఇతర సిబ్బంది ఎంతమంది ఉన్నారు? వారి అనుభవాలు తదితర వివరాలన్నిటిని ఆ సంస్థలకు అందజేయాలి. అప్పుడే సక్రమమైన షెడ్యూలింగ్ సాధ్యమవుతుంది. ఇవన్నీ భారీ ఖర్చుతో కూడినవి. అందుచేత ఉద్దేశపూర్వకంగానే ఇండిగో సంస్థ డిజిసిఎ ఆదేశాలను బేఖాతరు చేసింది. తనకు గల పలుకుబడి, ఆధిపత్యం చూసుకొని తనను డిజిసిఎ ఏమీ చేయలేదు అనే అహంభావంతో ఇండిగో వ్యవహరించింది.డిజిసిఎ తన ఆదేశాలను వెనక్కి తీసుకుంటుందనే దృఢ నమ్మకంతో యాజమాన్యం ఉంది. కానీ 'డామిట్ కథ అడ్డం తిరిగింది' అన్నట్లు డిజిసిఎ తన ఆదేశాలను ముందుగా నిర్దేశించిన తేదీ నుండి అమలుకు పూనుకున్నది. దానికి ఎలాంటి సన్నాహాలు చేయని ఇండిగో సంస్థ తన విమాన సర్వీసులను భారీగా రద్దు చేయాల్సి వచ్చింది (మొదటిరోజు 200, రెండవ రోజు 500, మూడో రోజు వెయ్యి విమానాలు రద్దు చేసింది). ఇదే అదనుగా మిగిలిన విమానయాన సంస్థలు ప్రయాణ చార్జీలను 10 నుంచి 15-20 రెట్లు పెంచేశాయి. ప్రయాణికులను దిమ్మ తిరిగేటట్లుగా బాదాయి. ప్రైవేటీకరణ దుష్ఫలితాలు ఎలా ఉంటాయో మరొకసారి రుజువయ్యింది. వెరసి ప్రయాణికులు బలిపశువులు అయ్యారు.చివరకు డిజిసిఎ తాత్కాలికంగా కొంత వెనకడుగు వేసింది. తన ఆదేశాల అమలు తేదీని 2026 ఫిబ్రవరి 10 వరకు పొడిగించింది. అయితే సుమారు 15 నెలల గడువులో భారీ నియామకాలు తదితర ఏర్పాట్లు చేయని ఇండిగో సంస్థ కేవలం రెండు నెలలలో డిజిసిఎ ఆదేశాలను ఎలా అమలు చేస్తుందనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. 2024 మే నెల నుంచి 2025 డిసెంబరు దాకా తన ఆదేశాల అమలుకు అవసరమైన సన్నాహాలు విమానయాన సంస్థలు, ముఖ్యంగా ఇండిగో తీసుకుంటున్నదీ లేనిది డిజెసిఎ పర్యవేక్షణ చేసిన దాఖలాలు లేవు. చేస్తే ఇలాంటి పరిస్థితి దాపురించేది కాదు. ఈ మొత్తం ఎపిసోడ్‌ను పరిశీలించినప్పుడు కేంద్ర ప్రభుత్వం, పౌర విమానయాన శాఖ మంత్రిత్వ శాఖ ఘోరంగా విఫలమయ్యాయని అర్థమవుతున్నది. దీనికి కేంద్ర ప్రభుత్వం, ఇండిగో సంస్థ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. 2026 ఫిబ్రవరి నాటికి పూర్తి స్థాయిలో నిబంధనలు అమలు చేయడానికి గ్యారెంటీ ఇవ్వాలి. లేదా మేము ఆదేశాలు ఇస్తాం, మీరు వాటిని ఉల్లంఘిస్తూ ఉండండి, మరల పొడిగిస్తూ ఉంటాం అని లోపాయికారిగా కేంద్ర ప్రభుత్వం (డిజిసిఎ), ఇండిగో సంస్థ ఒక అంగీకారానికి వచ్చాయా? ఇది వెండితెర మీద చూడాల్సిన సినిమా మాత్రమే.

# పాకిస్థాన్‌పై అమెరికా మరోసారి ప్రేమ..

**- పాకిస్థాన్ %ఖీ%-16 జెట్ల ఆధునికీకరణకు అమెరికా ఆమోదం**

**- ఈ ఒప్పందంతో పాక్‌కు పెరగనున్న సైనిక సామర్థ్యం**

**- పరిణామాలను నిశితంగా గమనిస్తున్న భారత్**



పాకిస్థాన్‌కు భారీ సైనిక సాయం అందించేందుకు అమెరికా ముందుకొచ్చింది. పాక్ వైమానిక దళానికి చెందిన %ఖీ%-16 యుద్ధ విమానాల ఆధునికీకరణ కోసం సుమారు 686 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 5,700 కోట్లు) విలువైన ఒప్పందానికి ఆమోదం తెలిపింది. ఈ డీల్‌లో భాగంగా అత్యాధునిక టెక్నాలజీ, విడిభాగాలు, శిక్షణ వంటివి అందించనుంది. అమెరికా రక్షణ భద్రతా సహకార సంస్థ (%ణూజూా%) యూఎస్ కాంగ్రెస్‌కు పంపిన లేఖను ఉటంకిస్తూ 'డాన్' పత్రిక ఈ వివరాలను వెల్లడించింది.ప్యాకేజీలో లింక్-16 వ్యవస్థలు, క్రిప్టోగ్రాఫిక్ పరికరాలు, ఏవియానిక్స్ అప్‌డేట్స్, సమగ్ర లాజిస్టికల్ సపోర్ట్ వంటివి ఉన్నాయి. ఈ ప్రతిపాదనపై యూఎస్ కాంగ్రెస్‌లో 30 రోజుల పాటు సమీక్ష జరగనుంది. ఈ కీలక పరిణామాలను భారత్ చాలా నిశితంగా గమనిస్తోంది. %ఖీ%-16 విమానాలను తయారు చేసే టెక్సాస్‌కు చెందిన లాక్‌హీడ్ మార్టిన్ కంపెనీ ఈ ప్రాజెక్టుకు ప్రధాన కాంట్రాక్టర్‌గా వ్యవహరించనుంది.పాకిస్థాన్ %ఖీ%-16 విమానాల నిర్వహణ, కార్యాచరణ భద్రతను మెరుగుపరచడానికే ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు అమెరికా స్పష్టం చేసింది. ఈ ఒప్పందం వల్ల ఈ ప్రాంతంలో సైనిక సమతుల్యత దెబ్బతినదని, తమ రక్షణ సన్నద్ధతపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండదని తన లేఖలో పేర్కొంది. ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో అమెరికా, మిత్రపక్షాలతో కలిసి పనిచేసేందుకు పాకిస్థాన్‌కు ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుందని తెలిపింది. ఈ ఆధునికీకరణతో %ఖీ%-16 విమానాల జీవితకాలం 2040 వరకు పెరుగుతుందని వివరించింది. 2021లోనే పాకిస్థాన్ ఈ అప్‌గ్రేడ్‌ల కోసం అభ్యర్థించినప్పటికీ, అప్పటి పరిస్థితుల నేపథ్యంలో అమెరికా స్పందించలేదు. ఇప్పుడు ఈ ఒప్పందానికి ఆమోదం తెలపడం ప్రాధాన్యత సంతరించుకుంది.